ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

**** Telephones : 74212- 74343

ఆంధ్రజ్యోతి

123567

సంపుటి 18 సంచిక 90 | విజయవాడ, సెప్టెంబర్ 30 1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక ఏజెంటుద్వారా	రు.పై.	పోస్టుద్వారా రు.పై.	వచిత్ర వార పత్రిక ఏజెంటుద్వారా	రు.పై	పోస్టుద్వారా రు.పై
1 నెలకు	9-40	10-00			
3 నెలలకు	28-20	30-00	3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	56-40	60-00	6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	112-80	120-00	12 నెలలకు	39-00	41-60

నకిలీ సర్టిఫికెట్ల ప్రయోగంతో జైలుప్రాప్తి

మీరట్, సెప్టెంబర్ 29— విద్యార్హతలకు సంబంధించిన బోగస్ సర్టిఫికెట్లతో సైనికులుగా శిక్షణ పొందడానికై చేరిన పది మంది యువకులను సైన్యాధికారులు నిన్న ఇక్కడ పోలీసులకు అప్పగించారు. ఈ పదిమందిని ఒక శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందడానికై పంపారు. అయితే వారు చేసిన నేరం బయట పడడంతో వారిని అక్కడినుంచి తొలగించారు. పిమ్మట పోలీసులు కేసు నమోదుచేసి, జైలుకు పంపారు.

వార్తా పత్రికల వ్యంగ్య చిత్రకారులు తన వెంట ఎందుకు పడుతున్నారో తెలియడం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు.—వార్త

షా కమిషన్ ఎదుట మాజీ మంత్రి శ్రీ గోఖలే సాక్ష్యం

హైకోర్టు న్యాయమూర్తుల విషయంలో 'అసాధారణ' నిర్ణయాలకు మాజీ ప్రధాని బాధ్యురాలని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29— ఆత్యయిక స్థితి అమలులో వున్న కాలంలో ఇద్దరు హైకోర్టు జడ్జీల విషయంలో "అసాధారణ" నిర్ణయాలకు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బాధ్యురాలని మాజీ న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే నేడు షా కమిషన్ ముందు చెప్పారు.

ఆత్యయికస్థితి కాలంలో అధికార దుర్వినియోగం, అత్యాచారాల గురించి దర్యాప్తు జరుపుతున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ జె. సి. షా కమిషన్ ముందు గోఖలే నేడు సాక్ష్యమిస్తూ, ఆమె అట్టి నిర్ణయాలకు కారణాలను తనకే చెప్పలేదని అన్నారు.

ఆమె నిర్ణయాలు కాను, ప్రధానన్యాయమూర్తి, దానికి సంబంధించిన ఇతరఅధికారులు చేసిన సిఫారసులకు ఉన్నాయని, ఆ నిర్ణయాలు అసంతృప్తి కలిగించాయని శ్రీ గోఖలే చెప్పారు.

బొంబాయి హైకోర్టులోని అదిషనల్ జడ్జి శ్రీ యు.ఆర్. లలిత్‌ను జడ్జీగా ధ్రువీకరించకపోవడం, ఢిల్లీ హైకోర్టు జడ్జి శ్రీ ఆర్.ఎస్. అగర్వాల్‌ను సెషన్స్ కోర్టు జడ్జీగా నియమించడానికి సంబంధించిన కేసులపై నేడు విచారణ ప్రారంభమైనది.

ఈ రెండు కేసుల విషయంలో శ్రీ గోఖలే కాక అప్పటి హోం శాఖ కార్యదర్శి, న్యాయశాఖలో కూడా కార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఎస్. ఖురానా గూఢచారి విభాగం డైరెక్టర్ శ్రీ ఎస్.ఎస్ మాథుర్‌లనుకూడా విచారించవలసి వుంది ఈ కేసులను, కమిషనుకు అందిన 48 వేల పిర్యాదులలో ప్రభుత్వం సరవరాచేసిన వైళ్ళవల్ల అధికారాన్ని దుర్వినియోగం చేసినట్టు ప్రాథమికంగా అనుమానం వున్న కేసులను విచారణ జరపనున్నట్టు జస్టిస్ షా చెప్పారు.

జస్టిస్ యు ఆర్. లలిత్ కేసు సంగ్రహంగా ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ చదివారు. ఆయన ఉద్యోగాన్ని ధ్రువీకరించకపోవడం అప్పటివరకు అమలులో వున్న ఆచారానికి విరుద్ధమని, అందువల్ల అది

(మిగతా 5వ పేజీలో)

షా కమిషన్ ఎదుట ప్రథమ సాక్షిగా గోఖలే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29—ఆత్యయిక స్థితి అమలులో వున్న కాలంలో జరిగిన అత్యాచారాలపై షా కమిషన్ తన దర్యాప్తుమ నేడు ప్రారంభించింది. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలు, వారి పదవులను ధ్రువీకరించకపోవడం – బొంబాయి న్యాయమూర్తి శ్రీ లలిత్, ఢిల్లీ న్యాయమూర్తి శ్రీ ఆర్.ఎస్.అగర్వాల్ పదవులను ధ్రువీకరించకపోవడాన్ని—గురించి పరిశీలించింది.

ఈ కమిషన్ ఎదుట మొదటగా ఆత్యయిక స్థితి కాలంలో న్యాయశాఖ, కంపెనీల వ్యవహారాల మంత్రిగా వున్న శ్రీ హెచ్. ఆర్. గోఖలే సాక్ష్యం చెబుతారు.

శ్రీ జె. సి. షా ప్రకటన

భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ జె. సి. షా విచారణను ప్రారంభించడానికి ముందు ఒక ప్రకటన చేస్తూ, తమకమిషన్ వాస్తవాలను తెలుసుకొనగలదని, అయితే, ఎవ్వ్యక్తిని శిక్షించడానికి తమకుఅధికారంలేదని స్పష్టంచేశారు.

కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించగలదని, లావా దేవీలలో అధికార దుర్వినియోగానికిగల అవకాశాలపై దర్యాప్తుజరిపి తాత్కాలిక లేదా తుది నివేదికలను సమర్పించగలదని ఆయన చెప్పారు.

ఒకే ఒక ప్రేక్షకుడు

విచారణ ప్రారంభంకావడానికి అయిదు నిమిషాలముందు వరకు పోటియాలా భవనం కమిటీ హాలులో ప్రజలకు ఉద్దేశించిన కుర్చీలలో ఒకే ఒక బాలుడు ఆశీనుడై వున్నాడు.

శ్రీ షా సరిగా 9.30 గంటలకు భవనంలో ప్రవేశించారు. ఆయన రాకకు కొన్ని క్షణాల ముందుగా కొద్దిమంది హాలులోకి వచ్చారు. శ్రీ షా హాలులోకి రాగానే ఒక ప్రకటన చేశారు.

మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే భార్య శ్రీమతి గోఖలే ముందు వరుసలో ఆసీనులైనారు. కాగా ఆమె భర్త శ్రీ గోఖలే సాక్షిలోకం ఉద్దేశించిన కుర్చీలో ఆసీనులైనారు.

శ్రీమతి గోఖలే పరవన ఆత్యయికస్థితి కాలంలో న్యాయశాఖ కార్యదర్శిగా పని చేసిన శ్రీ ఎస్. ఎస్. ఖురానా ఆసీనులైనారు.

ఢిల్లీ పత్రికలవారు గణనీయంగా హాజరైనారు. కొద్దిమంది న్యాయవాదులు కూడా వచ్చారు.

ఈ భవనం లోగడ పాటియాలా మహారాజా ఢిల్లీ వసతిగృహంగా వుండేది ఇది ఇటీవల వరకు కొంతకాలం ఢిల్లీ హైకోర్టు భవనంగాకూడావుంది. స్వాతంత్ర్యానంతరం కొంతకాలం ఈ భవనంలో లార్డ్ హేస్టింగ్స్ నైజేషన్ రీజియనల్ ప్రధాన కార్యాలయంగా వుండేది.

పాటియాలా భవనం "ఇండియా గేట్" పరిసరాలలో గల ప్రిన్స్‌పార్క్‌లో వుంది

తమకు అందిన 48 వేల పిర్యాదులను షా కమిషన్ దర్యాప్తు చేయగలదని శ్రీ షా చెప్పారు.

తమకు అందిన పిర్యాదులను ప్రభుత్వం ఇతర సంస్థలు పరిశీలించి దర్యాప్తు చేయవలసినవాటి జాబితా సిద్ధం చేశారు.

కమిషన్ అభ్యర్థనపై కేంద్ర ప్రభుత్వం సరవరా చేసిన వైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అధికారాన్ని దుర్వినియోగం చేసినట్టు స్పష్టమైన కేసులపై బహిరంగ విచారణ ప్రారంభమైనదని శ్రీ షా చెప్పారు.

ప్రభుత్వ వైళ్ళ ప్రాతిపదికగా దర్యాప్తును చేపట్టినప్పుడు మితిమీరి వ్యవహరించిన సంఘటనలతో సంబంధం వున్నట్టు భావించిన ప్రభుత్వోద్యోగులను తమకు దర్యాప్తులో తోడ్పడడానికి ఆహ్వానించగలమని శ్రీ షా చెప్పారు.

కమిషన్‌కు అందచేసిన సమాధానానికి, కమిషన్ ముందు హాజరు కావలసినదిగా కోరిన వ్యక్తులు అందజేసిన సమాధానానికి పొత్తుకుదరని పక్షంలో కొన్ని నిర్దిష్టమైన విషయాలపై కమిషన్ సాక్ష్యాన్ని రికార్డు చేయగలదని శ్రీ షా వెల్లడించారు.

కమిషన్ అఫిడివిట్లద్వారా లేదా కమిషన్ ముందు విచారణద్వారా సాక్ష్యాన్ని సేకరించవచ్చు. అఫిడివిట్లు, కమిషన్ ముందు విచారణలో సాక్ష్యాలు చెప్పినవారిని క్రాస్-ఎగ్జామినేషన్ చేయడానికి, వారి సాక్ష్యాలవల్ల దెబ్బతిన్నవారికి అవకాశం ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఈ పద్ధతి ప్రకారం మితిమీరి వ్యవహరించడానికి బాధ్యులైన లేదా ఆ సంఘటనలలో సంబంధంగలవారికి కమిషన్ ముందు హాజరుకావడానికి, ప్రకటనలు చేయడానికి, విచారణలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారు.

గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మెహతా రాజీనామా: సుప్రీంకోర్టు జడ్జిగా శ్రీ డి. ఎ. దేశాయ్ నియామకానికి నిరసనగా

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 29— గుజరాత్ హైకోర్టులోని సీనియర్ న్యాయమూర్తులలో రెండవవాడైన శ్రీ జె. బి. మెహతా తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి ఎ దేశాయ్‌ని సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించినందువల, తన "ఆత్మప్రబోధాన్ని" పురస్కరించుకొని ఆయన ఈ నిర్ణయం గైకొన్నారు.

వచ్చే నెల అయిదవ తేదీనుంచి తన రాజీనామా అమలులోకివచ్చేవిధంగా చూడాలని కోరుతూ, శ్రీ మెహతా నేడు తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపగలరని తెలుస్తున్నది.

సుప్రీంకోర్టు జడ్జిగా శ్రీ దేశాయ్ నియమితులైంది మొదలు గతరెండు రోజులుగా శ్రీ మెహతా కోర్టుకు హాజరుకావడం లేదు. హైకోర్టులోని ముగ్గురు న్యాయమూర్తుల సీనియారిటీ క్రోసిరాజని శ్రీ దేశాయ్‌ని సుప్రీంకోర్టు జడ్జిగా నియమించడాన్ని బహిరంగంగా ఖండించారని ఆయన అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగానియామకానికి గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తుల నుంచి శ్రీ దేశాయ్‌ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్నిక చేశారని, సుప్రీం కోర్టులోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో సంప్రతించి ఆయన ఈ విధంగా ఎన్నిక చేశారని శ్రీ దఫ్తరే పేర్కొన్నారు.

దురుద్దేశంతో చర్య గైకొన్న సూచన ఉంటే తప్ప ఉన్నతాధికారులు కావించిన నియామకం వల్ల బాహాటంగా ఎలాంటి వివాదం ఉత్పన్నం కావలసిన పనిలేదు ఈ విషయంలో దురుద్దేశంతో వ్యవహరించినసూచనలేమీ లేవు" అని శ్రీ దఫ్తరే అన్నారు.

శ్రీ దేశాయ్ నియామకం సందర్భంగా ఇతర న్యాయమూర్తుల సీనియారిటీని క్రోసి రాజనడం జరిగిందన్న ఆరోపణను న్యాయ శాఖ మంత్రి బహిరంగంగా ఖండించారని ఆయన అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగానియామకానికి గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తుల నుంచి శ్రీ దేశాయ్‌ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్నిక చేశారని, సుప్రీం కోర్టులోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో సంప్రతించి ఆయన ఈ విధంగా ఎన్నిక చేశారని శ్రీ దఫ్తరే పేర్కొన్నారు.

అక్టోబరు 2నుంచి విద్యార్థులకు బస్సు కన్సెషన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 29— కళాశాలలు, పాలిటెక్నిక్‌సంస్థలు, ఉన్నత విద్యా పాఠశాలలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అక్టోబర్ 2 వ తేదీ నుంచి కన్సెషన్ కలిగిస్తున్నది.

ప్రతిరోజు ఒక డిపోలో టిక్కెట్టు ధరలో 35 శాతం కన్సెషన్ సౌకర్యాన్ని కల్పించారు ఈ సౌకర్యం 12 కి.మీ. దూరం వరకే కలిగివుంటుంది.

బొబ్బిలి, సీతానగరం చక్కెర ఫ్యాక్టరీలు

—స్వాధీనానికి ముఖ్యమంత్రి హామీ

విశాఖపట్నం, సెప్టెంబరు 29—ప్రస్తుతం మూతపడివున్న బొబ్బిలి, సీతానగరం చక్కెర ఫ్యాక్టరీలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ చెప్పారు.

రానున్న కొద్ది సంవత్సరాలలో రాష్ట్రంలో ఎలిమిది చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పాలని సంకల్పించినట్టు ఆయన వెల్లడించారు.

సిమెంటు ఎరువుల కర్మాగారాలను ప్రారంభించడాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ముఖ్యమంత్రిచెప్పారు. ఎగుమతి ప్రాతిపదికగాగల వస్తువులను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ సంవత్సరం తెలుగు కొత్త సిమెంటు ఫ్యాక్టరీలు పని ప్రారంభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు.

మద్రాసులో సినీనటి సునందిని దుర్మరణం

మద్రాసు, సెప్టెంబరు 29— నగరంలోని ఒక భవనంలో పని పదవ అంతస్తులో గల తన ఫ్లాట్ వెనుక బాల్కనీనుంచి పడిపోయిన కారణంగా 22 సంవత్సరాల సినీనటి కుమారి సునందిని నేడు దుర్మరణం పాలయ్యారు.

తన తల్లితో జరిగిన గృహ సంబంధమైన తగాదాల కారణంగా కుమారి సునందిని ఆత్మహత్య చేసుకుని వుండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆమె అయిదు తమిళం, తెలుగు చిత్రాలలో నటించారు.

ఆత్యయికస్థితి కాలంలో కాశ్మీర్‌లో భారతరక్షణ నిబంధనలక్రింద 1181 మందిని అరెస్టుచేసినట్టు శ్రీనగర్ వార్త

విమానం దారిమళ్లింపుదారుల కోర్కెలకు జపాన్‌ప్రభుత్వంఅంగీకారం: గెరిల్లాలచే ఐదుగురు ప్రయాణికులవిడుదల

ఢాకా, సెప్టెంబర్ 29— 156 మంది ప్రయాణీకులతోగల విమానాన్ని ఢాకా విమానాశ్రయంలో తమ అధీనంలో వుంచుకున్న గెరిల్లాల కోర్కెలను జపాన్ అంగీకరించింది తొమ్మిదిమంది ఖైదీలను విడుదల చేయడానికి. 60 లక్షల డాలర్లు చెల్లించడానికి జపాన్ ప్రభుత్వం అంగీకరించింది.

తమ కోర్కెలు ఆమోదించని పక్షంలో విమానంలోగల అమెరికన్ ప్రయాణికుని చంపివేయగలమని హెచ్చరించిన రెడ్ ఆర్మీ గెరిల్లాలు జపాన్‌లో విడుదలైన తమ మిత్రులను, తాము కోరిన వగడును నేడు ఢాకా తీసుకురావాలని షరతుపెట్టారు. అప్పుడే తాము భారతీయులు, పాకిస్తానీయులు, స్త్రీలు, పిల్లలను విడుదలచేయగలమని గెరిల్లాలు చెప్పినట్టు రేడియో సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఆ తర్వాత తాము ఎక్కడికి వెళ్ళేది చెబుతారు. ఇప్పటికివాడు ఎక్కడకి వెళ్ళేదీ తెలియలేదు. మిగిలిన దేశాల ప్రయాణికులను వారు వెళ్ళే దోవలో వివిధ విమానాశ్రయాలలో దించివేయగలరని కూడా తెలిపింది.

జపాన్‌లో తొమ్మిది మంది అతివాద ఖైదీలను 18 గంటలలోగా ఢాకా చేర్చడం కష్టమని టోక్యోలో మంత్రివర్గం ప్రధాన కార్యదర్శి సువాన్ సోనాడ్ చెప్పారు. ఆ గడువు చాలదన్నారు.

ఒక దశలో గత రాత్రి గెరిల్లాలు తమ తగివన్ని ప్రేలుడు వస్తువులను విమానం కాక్‌పిట్‌లో వుంచినట్టు విడుదలైనవారు చెప్పారు.

జపాన్ మంత్రివర్గం ఆమోదం

విమానాన్ని బలవంతంగా దారి మళ్ళించిన వారి కోర్కెలను జపాన్ మంత్రివర్గం అంగీకరించింది. జపాన్ మంత్రివర్గం నేటి ఉదయం అత్యవసర సమావేశం జరిపిన తర్వాత ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

మంత్రివర్గ సమావేశానికి ప్రధాని టకియోఫుకుడా హాజరయ్యారు. మంత్రివర్గ నిర్ణయాన్ని విదేశాంగ శాఖద్వారా వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలిపారు.

అస్వస్థులైన ప్రయాణికుల విడుదల

విమానంలో వున్న ప్రయాణికులలో అయిదుగురిని గెరిల్లాలు నేటి ఉదయం బంగ్లాదేశ్ కాలమానం ప్రకారం 3-45 గంటలకు విడుదల చేశారు. వారిలో నలు

[మిగతా 3వ పేజీలో]

విచారణ లేకుండా భూముల స్వాధీనానికి జిల్లా కలెక్టర్లకు అధికారం: హైకోర్టు ధ్రువీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 29—భూమి స్వాధీనం చట్టంక్రింద విచారణ జరుగకుండా భూమి స్వాధీనం చేసుకొనేందుకు జిల్లా కలెక్టర్లు ఇచ్చిన ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిన్న ధ్రువీకరించింది. ఈ భూములు స్వాధీనం చేసుకోవలసిన అత్యావశ్యకత దృష్ట్యా, దురుద్దేశంతో చేసిన ఆదేశాలు మినహా, పై ఆదేశాలను కోర్టులు పరిశీలించవలసిన అవసరం లేదని కూడా హైకోర్టు తెలియజేసింది.

పేదలకు ఇళ్ళ స్థలాలు కల్పించడం కోసం ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవలసినఅవసరం"గతంలోను,ఇపుడు కూడా అర్థంపే"నని న్యాయమూర్తులు శ్రీఎ.వి. కృష్ణారావు, శ్రీ కె.పున్నయ్యలతో గల డివిజనల్ బెంచి నిన్న వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా భూములు స్వాధీనం చేసుకోడాన్ని, వారాలు చేస్తూ హైకోర్టుకు వచ్చినరిట్ దరఖాస్తులకు సంబంధించి డివిజన్ బెంచి పై అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

ఇటువంటి రిట్ దరఖాస్తులు భూములున్న యజమానులు వేశారు. అవి హైకోర్టులో పెండింగ్‌లో వున్నాయి. వ్యక్తిగత దరఖాస్తులను పరిశీలించడం ప్రారంభమైంది.

చట్టంలోని సెక్షన్-5 (ఎ) క్రింద అభ్యంతరాలు వినడానికి అవకాశం వున్నపే ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో వున్న రిట్ పిటిషన్లు, అన్ని కేసులు పేద హరిజనులకు నివేశన స్థలాలు కల్పించడం కోసం భూములు స్వాధీనం చేసుకున్నట్టివే.

పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలో ఇప్పటికే ఎంతో జాప్యం జరిగిందని, 30 ఏళ్ళ తరువాత కూడా నివేశన స్థలాల విషయంలో పేద హరిజనులు, ఇతర బలహీన వర్గాలకు చెందినవారి పరిస్థితి దయనీయంగా వుండడం దేశానికే అవమానమని న్యాయమూర్తులు అభిప్రాయం వ్యక్తపరిచారు.

లోకంతీరు

"అది తలనొప్పి కాదండి, పురుషుల మెదడు బరువు పెరుగుతున్నదట!"

కనబడుటలేదు

పేరు: కడియం వినోదకుమార్

పొట్టిగా, ఎర్రగావుండును. 15 సం॥ వయస్సు. కుడికంటిలో పుట్టు మచ్చ వున్నది, మెడలో తాయత్తు వున్నది. జుట్టుపెరిగియున్నది. ది23-8.77నుండి కనబడుటలేదు. ఆచూకితెలిసినవారికి తగినబహుమతి ఇవ్వబడును. బాబా విన్న ఏమీ అనను. తప్పనిపరిగా రమ్ము. అడ్రసు : కడియం చిన్నయేసు, టిక్కిలిరోడ్డు, సైకిల్‌షాపు లక్ష్మీపేట, (P.O) విజయవాడ-10

కర్షకుల సేవలో

"ఆంధ్రా బ్యాంక్ ముందంజ!

ఆంధ్ర ప్రాంతంలో మరొక రైతు సేవా సంఘం!

తూర్పు గోదావరి జిల్లా రైతు సోదరులకు సహాయపడేందుకు

కత్తిపూడి గ్రామంలో

రైతు సేవా సహకార సంఘాన్ని ఈనాడు ప్రారంభిస్తున్నాం!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

గౌ॥ శ్రీ జలగం వెంగళరావుగారు ప్రారంభిస్తారు.

ఆంధ్ర ప్రాంతంలో రైతు సోదరుల సహాయార్థం ప్రారంభించిన సేవా సంఘాలలో ఇది రెండవది!

ఆంధ్రలో

పేద రైతులకు వ్యవసాయంలో సౌకర్యాలన్నీ ఒకేచోట కల్పించేందుకు శ్రీకాకుళం జిల్లా, రణస్థలంలో ఆంధ్రా బ్యాంక్ మొదటి రైతు సేవా సంఘాన్ని ప్రారంభించింది!

తెలంగాణాలో

తెలంగాణా ప్రాంతపు నిస్సహాయ రైతుల సహాయార్థం వరంగల్లు జిల్లా, కుర్తిలో ఇదివరకే ఒక రైతు సేవా సంఘం స్థాపించబడింది!

రాయలసీమలో

రాయలసీమ రైతు సోదరులకు తోడ్పడేందుకు అనంతపురం జిల్లా కనేకల్ గ్రామంలో ఇటీవల మరొక సేవాసంఘం ప్రారంభించబడింది!

ప్రాంతీయ అసమానతల నిర్మూలనలో ఆంధ్రా బ్యాంక్ ప్రముఖ పాత్ర వహిస్తోంది!

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

కేంద్రకార్యాలయం, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500 001.

ఒ. స్వామినాథరెడ్డి: చైర్మన్.

సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజి

(నిర్వాహకులు : అకాడమీ ఆఫ్ జనరల్ & టెక్నికల్ ఎడ్యుకేషన్)

సిద్ధార్థ నగర్, విజయవాడ-10.

1977-78 విద్యా సంవత్సరమునకు అడ్మిషన్ ధరఖాస్తులు రిజిస్ట్రేషనుకు గడువు 6-10-1977 వరకు పొడిగించబడినది.

వై. వి. రావు.
సెక్రటరీ.

అకాడమీ ఆఫ్ జనరల్ & టెక్నికల్ ఎడ్యుకేషన్.

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

నూతన విధానం

ప్రభుత్వం విధించే ఆంక్షలవల్ల, నిర్బంధాలవల్ల—మొత్తంపై అన్ని రకాల కంట్రోల్స్‌వల్ల ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేకపోగా, అవినీతికి కారణ మౌతున్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందువల్ల వాటికి స్వస్తిచెప్పడం తన ఆశయంగా పెట్టుకున్నది.

బియ్యపు మండలాలను, వాటి మధ్య ధాన్యం రవాణాపై గల ఆంక్షలను రద్దుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు చేసిన నిర్ణయం ఈ ఆశయానికి అనుగుణంగానే వున్నది. ఈ ఖరీఫ్ సీజను నుంచి మండలాలమధ్య స్వేచ్ఛగా రవాణాను అనుమతించడానికి నిర్ణయించినటు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ బర్నాలా మొన్న ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఇటు రైతులు, మిల్లర్లు, ధాన్యం వర్తకులు బియ్యం మండలాల రద్దును కొంతకాలంగా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది కూడా ఇదే.

నిరుడు కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం దక్షిణ ఆహార మండలంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను చేర్చి వాటిమధ్య రవాణా ఆంక్షలను తొలగించింది. అయితే, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గాని, వర్తకులకుగాని సంతృప్తి కలిగించలేదు. కేరళ, మహారాష్ట్ర, గోవాలను కూడా ఈ మండలంలో చేర్చాలని, కనీసం కేరళనైనా చేర్చాలని కోరారు. కాని, అప్పటి ప్రభుత్వం ఇందుకు అంగీకరించలేదు.

ఇప్పుడు కేంద్రంలోని జనతా ప్రభుత్వం అసలు బియ్యపు మండలాలనే రద్దు చేసింది. దీనివల్ల వరి అధికంగా పండించే రాష్ట్రాలు ధాన్యాన్ని దేశంలో ఎక్కడికైనా స్వేచ్ఛగా రవాణా చేయడానికి అవకాశం కలుగుతున్నది. ఇది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో రైతులకు, వర్తకులకు, మిల్లర్లకు సంతృప్తి కలిగించగల నిర్ణయం.

వ్యవసాయం ఖర్చులు పెరిగిపోయినందున ప్రభుత్వం నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంట్ ధర తమకు గిట్టుబాటు కావడంలేదని రైతులు చాలాకాలంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం నిర్ణయించిన రేటు చాలా తక్కువ అని భావిస్తూ వచ్చింది. కొద్ది రోజుల క్రిందట న్యూఢిల్లీలో వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫారసులపై జరిగిన చర్చల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్వింటాల్‌కు సేకరణ ధరను నూరు రూపాయలుగా నిర్ణయించాలని కోరింది. తక్కిన రాష్ట్రాలు ఇంత ఎక్కువగా కోరలేదుగాని, మొత్తంపై 85 రూపాయలపైనే ధర నిర్ణయించాలని కోరాయి. కాని, కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తులను త్రోసిపుచ్చి వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసు చేసినట్టు 77 రూపాయల సేకరణ ధరను నిర్ణయించింది. ఇది ఇప్పుడు అమలులో వున్న రేటు కంటె మూడు రూపాయలు మాత్రమే ఎక్కువ.

అయితే, ఇదే సమయంలో ధాన్యం రవాణాపై ఆంక్షలను తొలగిస్తున్నందున, లెవీ విధానానికికూడా స్వస్తిచెప్పి సేకరణ లక్ష్యాలను నిర్దేశించకుండా వదలివేసినందున ఈ సేకరణ ధరకు ప్రాధాన్యం ఏమీ వుండదనే చెప్పాలి. ప్రభుత్వ సంస్థలు సేకరణను కొనసాగిస్తాయనే కేంద్ర వ్యవసాయ మంత్రి చెప్పారు. కాని, తరుగు రాష్ట్రాలకు స్వేచ్ఛగా ఎగుమతిచేసి ఇంతకంటె హెచ్చు ధరను రాబట్టుకునే అవకాశం వుంటే ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరకు ధాన్యాన్ని అమ్మవలసిన అవసరం ఏమున్నది? అందువల్ల కొత్త సేకరణ ధర నిజానికి మద్దతు ధరగానే పనిచేస్తుంది.

ప్రస్తుతం ఖరీఫ్ పంట దిగుబడి చాలా ఆశాజనకంగా వుండవచ్చునని అంటున్నారు. పైగా ప్రభుత్వపు భాతాలో ఆహార ధాన్యాలు విపరీతంగా నిల్వవున్నాయి. మొత్తంపై అన్ని రకాల ఆహారధాన్యాలు సుమారు రెండుకోట్ల టన్నుల వరకు నిల్వవున్నాయని అంచనా. ఈ నిల్వలు తరగడం లేదు కూడా. కనుక, ధాన్యం రవాణాపై ఆంక్షలను కొనసాగించడం, నిర్బంధంగా సేకరించడం వంటి పద్ధతులతో ఇప్పుడు అవసరం తీరిపోయిందని కేంద్ర ప్రభుత్వం భావించి వుండవచ్చు. ఈ నూతన విధానంవల్ల ఇప్పటికో ధరలు పెరగకపోవచ్చు. కాని, కొంత కాలం తర్వాత దీని ఫలితాలు ఎలా వుంటాయో చెప్పలేము.

జనతా పార్టీ సమావేశాలకు శ్రీ మధులిమాయే రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 29—రాష్ట్ర జనతా పార్టీ సమావేశాలకు ప్రత్యేకంగా హాజరవడానికి కేంద్రం నుంచి శ్రీ మధులిమాయే నేడిక్కడికు వచ్చారు.

సారస్వత పరిషత్తు హాలులో సమావేశమవుతున్న జనతా అడ్‌హాక్ కమిటీకి ప్రత్యేకాహ్వానితులుగా మరొక 80 మందిని పిలిచినట్టు తెలిసింది.

కమిటీని విస్తరించాలనేదానికి ప్రాతిపదికగా ఇది జరిగిందంటున్నారు. సమావేశాలు నేడు, రేపుకూడా జరుగుతాయి.

ఇద్దరు పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుల అరెస్టు

కరాచీ, సెప్టెంబరు 29 — ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నందుకు పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం మాజీ ప్రధాని భుట్టోకు చెందిన పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నాయకులు ఇద్దరికి 90రోజుల జైలు శిక్ష విధించింది.

సింధ్ వరగణాల మాజీ ఆరోగ్య శాఖ మంత్రి, పీపుల్స్ పార్టీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, లర్కానా పట్టణ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు వి ఎ. జునెజోలను అరెస్టు చేశారు. వారిని ఇప్పుడు సుక్కూర్ జైలులో నిర్బంధించారు.

స్వతంత్ర సంస్థలుగా ఆకాశవాణి, దూరదర్శన్

ప్రజాస్వామ్యంలో ప్రచార సాధనాలు కీలక పాత్ర వహిస్తాయి. అవి విస్పష్టికంగా, విషయాత్మకంగా వ్యవహరించాలి లేకపోతే ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గుతుంది

పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ప్రభుత్వానికి సంబంధంగల ప్రచార సాధనాలు ఆకాశవాణి, దూరదర్శన్. ఇవి విస్పష్టికంగా పనిచేయాలంటే ప్రభుత్వం అజమాయిషీ వీలైనంత తక్కువగా వుండాలి ప్రజాస్వామ్య దేశాలలోనే ఈ సంస్థల నిర్మాణం, అవి పనిచేసే తీరు భిన్నంగా వున్నాయి మొత్తం మీద ఈ సంస్థలు స్వయం నిర్ణయాధికారం లక్ష్యం దిశగా పయనిస్తున్నాయి.

బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బి. బి సి) ప్రసిద్ధమైనది దీని ప్రభావం పెక్కు ప్రజాస్వామ్య దేశాలపై ప్రసరించింది. బ్రిటన్‌లో తొలి రేడియో ప్రసారం 1922లో వినిపించింది. అప్పుడు పార్లమెంటు దృష్టి దీనిపై మళ్ళింది. ఎప్పుడైనా రేడియో ప్రసారాలు జరపడానికి ఒకేఒక లైసెన్సును పోస్ట్ మాస్టర్ జనరల్ (పి ఎం జి) మంజూరుచేయాలని అది నిశ్చయించింది 1922 లోనే బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి మొదటి లైసెన్సు మంజూరైంది తర్వాత బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలను పరిశీలన జరపడానికి సైకెస్ కమిటీ ఏర్పాటైంది బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలపై తుది అజమాయిషీ పార్లమెంట్‌కు ఉద్దేశ్యమైనదే వుండే ఒక మంత్రి చేతిలో వున్నా, ప్రభుత్వం మాత్రం ఆకాశవాణి కేంద్రాలను నిర్వహించరాదని ఆ కమిటీ సిఫారసు చేసింది అడ్వర్‌టైజింగ్ వ్యాపారాన్ని బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ నిర్వహించరాదని కూడా అది సూచించింది.

తదనంతరం 1926లో క్రాఫోర్డ్ కమిటీ నియమితమైంది ప్రయివేట్ కంపెనీలు వ్యవహారాలను అపేక్షించి, స్వేచ్ఛగా, ఎట్టి అదుపు లేకుండా ఆకాశవాణి కేంద్రాలను నడిపే విధానాన్ని అది తిరస్కరించింది అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణతో, యాజమాన్యంతో బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసును నడవడంకూడా తగదని అది సిఫారసు ఇచ్చింది. అందుకోసం పబ్లిక్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అది సిఫారసు చేసింది. పార్లమెంట్‌కు తుది అధికారం వున్నా, ముఖ్యమైన విధాన విషయంలో పార్లమెంటరీ ప్రతినిధిగా పోస్ట్‌మాస్టర్ జనరల్ వ్యవహరించవలసి వున్నా కార్పొరేషన్ గవర్నర్లబోర్డుకు ఈ పరిధిలో ఎలా వీలైనంత స్వేచ్ఛ వుండాలని కమిటీ సూచించింది. ఇది చాలా ప్రధానమైన విషయం బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలలో అప్పటికి, ఇప్పటికీ పాటిస్తున్న ముఖ్యమాత్రం ఇదే.

ఆ విధంగా 1927లో రాయల్ ప్రణాళిక ననుసరించి బి. బి సి సంస్థాపితమైంది బ్రిటన్‌లో బ్రాడ్‌కాస్టింగ్ కార్యకలాపాలన్నిటిని నిర్వహించే గుత్త సంస్థ ఇదే. 1952లో స్వతంత్రమైన టెలివిజన్ సంస్థ ఏర్పడినప్పటికీ, బ్రాడ్‌కాస్టింగ్‌కు సంబంధించినంతవరకు బి. బి. సి. ఏకైక సంస్థగా పనిచేస్తున్నది.

విధులు, ఆంక్షలు

దైనందినపు బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలలో బి.బి సి కి పూర్తి స్వేచ్ఛ వున్నప్పటికీ, తర్వాత వచ్చిన ప్రభుత్వ ప్రణాళికలు కొన్ని విధులను, ఆంక్షలను ప్రవేశ పెట్టాయి. ఏ నిర్దిష్టమైన విషయమైనా ప్రసారం చేయడం నుంచి కార్పొరేషన్‌ను ప్రభుత్వం నిరోధించవచ్చు అంటే ప్రభుత్వానికి పూర్తి వీటో అధికారం వుందన్నమాట. అంతేకాదు. మరొక ముఖ్యమైన ఆంక్షకూడా వుంది. అదేమిటంటే తక్షణ వ్యవహారాలపై లేదా ప్రభుత్వ విధానాలపై బి బి. సి తన అభిప్రాయాలను ప్రకటించకూడదు. 1927 లో తొలి ప్రణాళిక విడుదలైనప్పటినుంచి ఈ ఆంక్ష కొనసాగుతూనే వుంది.

అమెరికన్ విధానం

బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలలో అమెరికన్ వ్యవస్థ యూరోపియన్ విధానానికి పూర్తిగా భిన్నమైనది బ్రాడ్‌కాస్టింగ్‌సంస్థ యూరప్‌లో ప్రభుత్వ కృషితో వెలకొనిగా అమెరికాలో అది పూర్తిగా ప్రయివేట్ సంస్థలకృషిద్వారా అభివృద్ధిపొందింది.

ఇంతగా ప్రయివేట్ సంస్థల వ్యాపారంగా బ్రాడ్‌కాస్టింగ్ వృద్ధిపొందినా అమెరికాలో కూడా ప్రభుత్వపు జోక్యం తప్పలేదు వేవ్ బ్యాండ్‌ల చిక్కుముడుల్లో చిక్కుముడులు ఎర్పడడంతో గుత్తదోరణులు ప్రబలడంతో ఉత్పన్నమైన కల్లోల స్థితిని నివారించడానికి ప్రభుత్వం ఈ వ్యవహారంలో ప్రవేశించవలసి వచ్చింది. 1927 లో రేడియోచట్టం అమలులోకి వచ్చింది బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్‌లపై ప్రయివేట్‌యాజమాన్యాన్ని గుర్తించారు. కాని, రేడియో సాంకేతిక వ్యవస్థ ప్రభుత్వపరమైనదని అది స్పష్టంచేసింది ఏదైనా ఒక ప్రీక్వెన్సీలో ప్రసారం చేయడానికి ప్రయివేట్ వ్యక్తికి లైసెన్సు మంజూరైనా అతనికి యాజమాన్యపు హక్కు లభించదు. అంతేకాకుండా ఆకాశవాణి ప్రసారాలపైన కూడా 1934 లో వచ్చిన మరొక చట్టం కొన్ని ఆంక్షలు విధించింది. వాటి ప్రకారం రాజకీయ సంబంధమైన ప్రసారాలు చేయడానికి వీలు లేదు. అలాంటివి ఏవైనా జరిగితే ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్.సి సి) అనుమతితో జరగాలి.

విదేశ ప్రసారాల నిమిత్తం అమెరికా ప్రభుత్వం అధిక సంఖ్యలో రేడియో స్టేషన్‌లను నిర్వహిస్తున్నది. ఈ స్టేషన్‌లకు ఎఫ్ సి సి. అధికారాలు వర్తించవు. ఈ సంస్థలలో అత్యంత ప్రధానమైనది వాయిస్ ఆఫ్ అమెరికా. ఇది అమెరికా సమాచార సంస్థ ఆధ్వర్యాన నడుస్తున్నది. అమెరికా ప్రభుత్వం విధానాలను విదేశాలకు తెలియజేయడం ఈ సంస్థ ముఖ్యవిధి తన సైనిక దళాలకోసం ప్రసారాలు చేయడానికి ప్రపంచమంతటా పెక్కు రేడియో స్టేషన్‌లను అమెరికా ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

ఇండియాలో రేడియో

ఇండియాలో బ్రాడ్‌కాస్టింగ్ ఆదిలో ప్రయివేట్ వ్యవహారంగా కొద్దికాలం నడచినా అది పూర్తిగా ప్రభుత్వ కృషి ద్వారానే అభివృద్ధి చెందింది 1924 లో కొన్ని ఔత్సాహికవు రేడియో క్లిబ్‌లు వుండేవి. కాని ఒక వృత్తిగా 1926 లో బ్రాడ్‌కాస్టింగ్ మొదలైంది. అప్పుడు ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ఏర్పడింది. దానికి కలకత్తా, బొంబాయిలలో స్టేషన్‌లు వుండేవి విధుల కొరతవల్ల ఈ కంపెనీ 1930లో రద్దు అయింది. ప్రజలనుంచి ఒత్తిడిరాగా ప్రభుత్వం ఆ కంపెనీని స్వాధీనం చేసుకుని, ఇండియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసును ప్రారంభించింది. తర్వాత బి. బి. సి సహకారంతో 1936లో కొత్త సంస్థ ఏర్పడింది దానికి "ఆలిండియా రేడియో" అని (ఎ ఐ. ఆర్.) నామకరణం చేశారు.

ఎ. ఐ ఆర్. ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పనిచేస్తున్నది. ఈ సంస్థ ప్రధాన నిర్వహణాధికారి (డైరెక్టర్ జనరల్) మంత్రిత్వ శాఖకు నివేదికలు సమర్పిస్తాడు. ప్రభుత్వం నిర్ణయించిన విధానాల అమలుకు ఆయనే బాధ్యుడు

ఎ. ఐ. ఆర్. వ్యవస్థపై చాలకాలంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. 1948 మార్చి 15వ తేదీన రాజ్యాంగ నిర్ణయసభలో జరిగిన చర్చకు జవహర్‌లాల్ నెహ్రూ సమాధానమిస్తూ బ్రాడ్‌కాస్టింగ్ వ్యవహారాలకై స్వయం నిర్ణయాధికారం గల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి తన సుముఖత వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఈ అభిప్రాయం బలపడుతూ వచ్చింది.

కొన్ని కమిటీలు కూడా ఈ మేరకు సిఫారసులు చేశాయి 1965లో డాక్టర్ ఎస్. భగవంతం అధ్యక్షుడుగా ఏర్పాటైన కమిటి టెలివిజన్ రంగానికి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని సలహా ఇచ్చింది. డాక్టర్ దాండా కమిటి ఈ సూచనను బలపరిచింది. 1966లో ఈ కమిటి ప్రభుత్వానికి సమర్పించిన తన నివేదికలో రేడియో, టెలివిజన్‌లకు ఒక్కొక్కటి చొప్పున స్వయం నిర్ణయాధికారం గల కార్పొరేషన్‌లు రెండింటిని ఏర్పాటుచేయాలని సిఫారసు చేసింది 1974 ఏప్రిల్ 16 వ తేదీన అప్పటి బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఈ సూచనను సమర్థించారు. కాని, శ్రీమతి గాంధి పై ఖరీదువల్ల ఈ ప్రతిపాదన బుట్టదాఖలైంది. 1974 మే తొమ్మిదవ తేదీన శ్రీమతి గాంధి మాటాడుతూ రేడియో, టెలివిజన్‌లు ప్రభుత్వం అదుపులోనే కొనసాగాలని ప్రకటించారు.

1977 జనవరిలో ఎన్నికలు ప్రకటించినప్పుడు బ్రాడ్‌కాస్టింగ్ విధానంలో విప్లవాత్మకమైన మార్పు చేయగలమని జనతా పార్టీ వాగ్దానం చేసింది ఆలిండియా రేడియో, దూరదర్శన్, సమాచార్‌ల మీద గుత్తాధిపత్యం వల్ల ప్రచార సాధనాలను అధికార పక్షం ప్రచారానికి వినియోగించడం జరుగుతున్నదని, ప్రతిపక్షం తన అభిప్రాయాన్ని ప్రజలకు తెలియజేయడానికి తగిన అవకాశాలు లేకుండా పోయాయని జనతా పార్టి తన ఎన్నికల ప్రణాళికలో స్పష్టంచేసింది. ఆలిండియా రేడియో, దూరదర్శన్‌లను, పబ్లిక్స్ డివిజన్‌ను విజ్ఞమైన స్వయం నిర్ణయాధికారంగల సంస్థలుగా చేయగలనని పార్టి హామీ ఇచ్చింది. జనతా పార్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్టు 19వ తేదీన ఈ సమస్యను పరిశీలించడానికి ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ బి. జి వర్గీస్ అధ్యక్షుడుగా పదకొండుమంది సభ్యులతో నివుణుల బృందాన్ని నియమించారు. ఈ బృందం మూడు మాసాలలోపల తన నివేదికను ప్రభుత్వానికి అందజేయవలసివుంది. ఈ బృందం ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుగుణంగా తగిన సిఫారసులు చేయగలదని ఆశించవచ్చు.

—"దర్శక్"

హైదరాబాద్‌లో కుమారి రాధాప్రసాదరావు నృత్య ప్రదర్శన

వయస్సుకు చిన్నదైనా, తనలో ఉబికే భావన వేగాన్ని అపురూపంగా, కళాత్మకంగా నర్తించి చూపడంలో ఎంత మాత్రం పెద్దవారికి తీసిపోని నర్తకి కుమారి రాధా ప్రసాదరావు

అందుకే, ఈమధ్య ఆమె రవీంద్ర భారతిలో ఇచ్చిన ప్రదర్శన చూచిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఓబులరెడ్డి కుమారి రాధా కళానైపుణ్యాన్ని ఎంతో అభినందించారు.

ప్రధానంగా రాధలో చెప్పుకోదగింది లయజ్ఞానం. ఆమె "సమయానికి తగు మాటలాడేనే" ప్రదర్శించినా, "నిందతి చందన" అష్టపది అభినయించినా — వాటన్నిటిలోను ఆమె లయవల్ల చూపే శ్రద్ధా పక్షుల ద్యోతకమవుతాయి.

త్యాగరాజ పంచరత్న కీర్తన "సాధించెనే"లో ఆమె నాట్యనాదన గోచరించక తప్పదు. కేవలం చిలకపలుకుల్లా కాకుండా కీర్తనలోని భావాలకు చక్కని ముద్రలను ఆమె పట్టింది.

అయితే "మరుబారి తాళలేనురా" అన్న జావళి ప్రదర్శిస్తున్నప్పుడు— అపుడు చిన్న బాలిక నర్తనం చూస్తున్నాము కదూ? అన్న ఆలోచనమెదుస్తుంది దానికి కారణం ఆమె వయస్సు కావచ్చు, లేదా, ఆమె మూర్తి కావచ్చు, శ్రీ కృష్ణుని కొంటెలీల లేక రోజు కొక ఊరు, గంట కొక వాడ తిల్లానా ఇత్యాదులనుకూడా బాగానే నర్తించి ప్రేక్షకులను అలరించింది.

ఈ నృత్యకార్యక్రమానికి శ్రీమతి లక్ష్మీ సుబ్రహ్మణ్యం గానంతో సహకరించారు. రాధ గురువు శ్రీ వి ఎస్. రామమూర్తి నట్టువంగం నిర్వహించారు. మృదంగం శ్రీ వారణాసి వయోలిన్ శ్రీ రాధాకృష్ణన్, వేణువు శ్రీ మురహరి వాయించారు.

కళావని

రంగస్థల వృత్తి కళాకారులు

ఇల్లు వాకిలి లేక, డబ్బు దపకం లేక తమ వల్లల భవిష్యత్తును చక్కగా దిద్దుకోలేక అలా అలా తిరుగుతూ వచ్చిన అనేక సమస్యల గురించి, వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించడానికి గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో అక్టోబర్ తొమ్మిదవ తేదీన వృత్తి కళాకారుల వదన్సు నిర్వహించనున్నట్టు తెలియజేశారు.

ఇలాంటి వదన్సులను సంవత్సరానికి నాలుగు చొప్పున ఏర్పాటుచేసి, ఆ కళాకారుల సమస్యలు సత్వరంగా తొలగించడానికి కృషిచేయనున్నట్టు ఆమె వెల్లడించారు.

భరతనాట్య భంగిమలో కుమారి రాధాప్రసాదరావు

చిలకలూరిపేటలో అక్టోబర్ తొమ్మిదవ తేదీన వృత్తి కళాకారుల వదన్సు నిర్వహించనున్నట్టు తెలియజేశారు.

చిలకలూరిపేట వదన్సుల సందర్భంగా, కేవలం రంగస్థల కళాకారులే కాకుండా శ్రీమతి జమున, మరి కొందరు సినీనటులు కలిసి ప్రదర్శన లిచ్చి, విధులను ప్రోగు చేయనున్నట్టు, ఈ నిధులు రంగస్థలవృత్తి కళాకారుల సంక్షేమానికి వెచ్చించనున్నట్టు ఆమె చెప్పారు. రంగస్థల కళాకారులు- జీవితబీమా, వృద్ధాప్యపు పెన్షన్ తదితర సంక్షేమ పథకాలవల్ల లాభంపొందడానికి వీలుగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతోకూడా సంప్రతింపులు జరపగలనని శ్రీమతి జమున తెలియజేశారు.

—శ్రీ టి. ఉదయవర్లు

జన వాక్యం

భూ సంస్కరణలను ప్రజలు తిరస్కరించారా?

ఈ నెల 25వ తేదీన గుంటూరులో జరిగిన రైతు సమాఖ్య సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి గత లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు భూ సంస్కరణలను వ్యతిరేకించారని అన్నారు కాని ఇది సత్యదూరం. ప్రజలు తిరస్కరించినది కాంగ్రెసులో ఏర్పడిన స్వార్థపూరిత వాతావరణాన్ని, ఇందిర కుటుంబ నియంతృత్వ విధానాలను మాత్రమే.

భూ సంస్కరణలలో లోపాలు వుండి వుండవచ్చు. ఆ లోపాలను సవరించవలసిన బాధ్యత జనతా ప్రభుత్వానిది. కాంగ్రెస్ ఓటమిని భూ సంస్కరణల తిరస్కారంగా చిత్రీకరించడం ఇటువంటి రైతు పెద్దలకు అందవాదే

ప్రజలు నిరంతర జాగరూకతతో వుండి ఇట్టి ప్రజా వ్యతిరేక శక్తులను అణచివేయవలిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. జనతా పార్టి నాయకులు ఇటువంటివారిని పార్టీకి దూరంగా వుంచి, ప్రజల ఆశలను నెరవేర్చగలరని ఆశిస్తున్నాను.

కె.ఎస్. రెడ్డి, గుంటూరు

రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌కు రాజంపేటలో హాల్ట్

రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రవేశపెట్టడం మిక్కిలి సంతోషదాయకమైన విషయం. కాని రాజంపేటలో ఆగే వీలులేకపోవడం కడుశోచనీయం, బాధాకరం. రాజంపేట కడప జిల్లాలో పెద్దపట్టణం. వ్యాపార కేంద్రం. అన్ని డివిజనల్ కార్యాలయాలు వున్నాయి.

రైళ్ళేలు ప్రారంభించినప్పటినుంచి అన్ని ప్యాసింజర్లు, ఎక్స్‌ప్రెస్‌లు రాజంపేట స్టేషనులో ఆగుతుండేవి. కాని గత అక్టోబరు నుంచి ఎక్స్‌ప్రెస్‌లు (11, 12) ఆగడం లేదు. దీనివలన రాజంపేట ప్రజలు అనేక కష్టనష్టాలకు గురిఅవుతున్నారు. దీనికి తోడు రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను కూడా రాజంపేటలో ఆగకుండా చేయడం అనుచితం.

కావున రైల్వే అధికారులు ప్రజల ఇబ్బందులను గమనించి సత్వరమే రాజంపేట స్టేషనులో రాయలసీమ, దాదర్ ఎక్స్‌ప్రెస్‌లు ఆగేటట్టుగా ఆదేశాలివ్వగలరని ఆశిస్తున్నాను.

డి సి. సుబ్బయ్య, రాజంపేట.

వశిష్టపై వంతెన

వశిష్టపై నర్సాపురం వద్ద వంతెన నిర్మించి ఉభయ గోదావరుల మధ్య పరావరి రాకపోకల సౌకర్యం కల్పించాలన్న ప్రభుత్వం వారి ఆలోచన బహుధా అభినందనీయమే.

ఈ వంతెన నర్సాపురం వద్ద కాకుండా కాటిపాక మఠం వద్ద నిర్మించాలని ఆదాల గోపాలం వాంఛిస్తున్నారు. పాలకొల్లు వర్తకానికి ప్రధాన కేంద్రం కావడం వల్ల కాటిపాక మఠం వద్ద వంతెన నిర్మాణం జరిగితే కోనసీమకు పాలకొల్లు మరీ దగ్గరౌతుంది. నర్సాపురం వద్ద గోదావరి ప్రవాహ వేగం ఎక్కువ, లోతు ఎక్కువ, కాటిపాకమఠం వద్ద వంతెన నిర్మిస్తే పని సులభం కావడమే కాకుండా ఖర్చుకూడా తక్కువ అవుతుంది. ఎక్కువ మందికి ఉపయుక్తం అవుతుంది. అందుచేత ప్రభుత్వం సాంకేతిక నిపుణుల సలహా ననుసరించి కాటిపాకమఠం వద్ద వంతెన నిర్మాణానికి సంకల్పించడం భావ్యమని తలస్తున్నాను.

వలవల బాబ్జి,
కొమరాడ, రాజోలు తాలూకా

రాష్ట్రంలో పెన్షనర్లకు తాత్కాలిక సహాయం

రాష్ట్రంలోని పెన్షనర్లకు అక్టోబరు నుంచి ఎది శాతం తాత్కాలిక సహాయం ఇవ్వనున్నట్టు "ఆంధ్రజ్యోతి"లో వెలువడిన ప్రకటన చూసి సంతోషించాం. కాని, 1976 అక్టోబరు నుంచి పెంచిన (డి.ఎ.) తాత్కాలిక సహాయం ఇంతవరకు ఇవ్వడం లేదు. కాన ప్రభుత్వం వెంటనే ఆ జి. ఓ ను వ్రతి తాలూకాకు పంపి లోగడ నుంచి అనగా 1976 అక్టోబరు నుంచి ఆ పది శాతం డి ఏ. కూడ ఇచ్చే ఏర్పాటుచేయిందగోరుతున్నాను.

కొడాలి వెంకటేశ్వరరావు,
ఆముదాలపల్లి, గన్నవరం తాలూకా

క్రికెట్ జట్టుకు క్రీడాకారుల ఎన్నిక

ఈ నెల 25వ తేదీన ఐ. వి. ఆర్. 'క్రీడాభిరామం' శీర్షికక్రింద వ్రాసిన వ్యాసం చదివాము. బేడీని ఆస్ట్రేలియా పర్యటనకు పరిశీలన చేయకపోవడం అన్యాయమే. కాని వెంకట రాఘవన్ విషయంలో ఐ. వి. ఆర్. పొరపాటు పడ్డారని చెప్పక తప్పదు. వెంకటరాఘవన్ సాధారణ స్థాయి బౌలర్ అని. అసలు టీములో ఎన్నిక అయే అర్హతలేదని అన్నారు. కాని ప్రసన్నతో పోల్చినపుడు వెంకట్ బౌలింగ్ తక్కువగా కనిపించవచ్చు. నేడు ప్రపంచంలో ప్రసన్న తర్వాత బెస్ట్ ఆఫ్ స్పిన్నర్ వెంకటరాఘవన్ మాత్రమే! ఇండియాలో ఉన్న కొద్ది మంది మంచి క్లోజ్ ఫీల్డర్స్‌లో వెంకటరాఘవన్ ఒకరు.

ఇక గవాస్కర్ విషయం. చాల ఇంగ్లీషు దినపత్రికలలో ప్రకటించినట్టు, వత్రికలో వ్యాసం వ్రాసినందుకు బోర్డువారు గవాస్కర్ నుంచి క్షమాపణ కోరలేదని. గవాస్కర్ ఎన్నిక గురించి కంగారువడవలసినవసరులేదని బొంబాయివత్రిక (స్పోర్ట్స్ వీక్ 25వ తేదీ, 8వ పేజి) ప్రకటించింది గమనించ కోరుతున్నాను

యస్. చిట్టిబాబు,
అప్పాపురం, గుంటూరు జిల్లా

మనిషి తప్పనిసరులు

మనకు నిజమైన అవసరాలు చాలా కొంచెమే. అహేతుజనితమైన అవసరాలకు మాత్రం అంతు వుండదు. —లపేటర్.

1977 సెప్టెంబర్ 30 శుక్రవారం	1977 అక్టోబర్ 1 శనివారం
శ్రీ పింగళ నామ సంవత్సర భాద్రపద బహుళ తిథి: మధ్య 2-44 భరణి: తెల్ల 5-37 వర్జ్యం: మధ్య 2-13 నుంచి 3-46 వరకు	శ్రీ పింగళ నామ సంవత్సర భాద్రపద బహుళ పంచమి: సాయం 4-18 కృత్తిక: పూర్తి వర్జ్యం: సాయం 6-46 నుంచి 8-31 వరకు

చిత్రసీమ

"నవ్వుతూ బ్రతకాలి"

విజయవంతమైన చిత్రాల దర్శకుడు పి. చంద్రశేఖర రెడ్డి దర్శకత్వంలో నరేంద్ర ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన "నవ్వుతూ బ్రతకాలి" చిత్రం నవంబరులో విడుదలకానున్నది. కథలో, కథనంలో శ్రద్ధ తీసుకుంటూ అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకర్షించేలా చిత్రాలను రూపొందించే కొద్దిమంది చక్కని దర్శకులలో పి. చంద్రశేఖర రెడ్డి ఒకరు.

తెలుగు తెరకు ఎందరో తారలను ఆయన పరిచయం చేశారు. ఇవాళ తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తూ

"నవ్వుతూ బ్రతకాలి"లో సత్యప్రియ

నటిగా చక్కని పేరు తెచ్చుకుంటున్న కుమారి సత్యప్రియనుకూడా "బ్రతుకే ఒక పండుగ" చిత్రంద్వారా చంద్రశేఖరరెడ్డి తెరకు పరిచయంచేశారు ఇప్పుడు "నవ్వుతూ బ్రతకాలి" చిత్రంలో సత్యప్రియ ఎంతో వైవిధ్యం వున్న పాత్ర ధరించింది.

చంద్రమోహన్, కాంచన, రంగనాథ్, గుమ్మడి, అంజలీదేవి, రమాప్రభ, అనిత ఇతర ముఖ్య పాత్రలు ధరించారు. ఈ చిత్రానికి ఎన్. లక్ష్మీదేవి కథ, పిచ్చిశెట్టి మాటలు, జి. కె. వెంకటేష్ సంగీతం. మెహ్లా యిరాని ఛాయాగ్రహణం సమ

'గిరాయిపల్లి అడవిలో చెట్లకు కట్టివేసి నలుగురు నక్సలైట్ల కాల్చివేత'

—భార్గవ కమిషన్ విచారణలో ప్రత్యక్షసాక్షి భిక్షపతి కథనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 28 — గిరాయిపల్లి నక్సలైట్, పోలీసు సంఘర్షణ నేడు భార్గవ కమిషన్ విచారణకు వచ్చింది. ఇందులో తొలుత శ్రీ పి. నరసింహారెడ్డి సాక్ష్యాన్ని పొరహక్కుల సంఘం వకీలు శ్రీ అయ్యపురెడ్డి ప్రవేశపెట్టారు.

శ్రీ నరసింహారెడ్డి సాక్ష్యం పూర్తి పాఠం: నేను గుంటూరులో అడ్వకేట్‌గా మూడేళ్ళు ప్రాక్టీసు చేసిన అనంతరం 1957లో మెదక్ జిల్లా సిద్దిపేటలో ప్రాక్టీసు పెట్టాను. కమ్యూనిస్టు పార్టీ చీలకముందు ఆ పార్టీలో ఒక ముఖ్య సభ్యుడిగా మెదక్ జిల్లాలో పని చేశాను. కార్యదర్శిగా ఎన్నికయ్యాను. 1968లో మరొక చీలిక వచ్చిన అనంతరం నేను పార్టీలో వుండక, కేవలం ప్రాక్టీసు కొనసాగిందాను. జిల్లాలో నేను క్రిమినల్ లాయర్‌గా దురదృష్టవశాత్తు పేరు పొందాను. కాని, నాక్సలయిట్లకు అదృష్టమైంది నేనివ్వటికి 70 కేసులు పెండెన్స్‌లో చేశాను. ఒక్క కేసులో ఒక్కరిని పోలీసు ప్రాసిక్యూట్ చేయలేకపోయింది. నాక్సలయిట్ దొంతుల అంతయ్య 1975 జూన్ 22వ తేదీన హత్యకానిచబడ్డాడు అదినక్సలైట్ చర్యగా పోలీసు ఆపాదించారు. నక్సలైట్ కేసులు ప్రత్యేకంగా విచారించే బాబయ్య అనే స్పెషల్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టరు నన్ను కూడా నిందితునిగా చేర్చారు.

అంకెల లక్ష్మిరెడ్డి అనే అతను నిర్యాణ ఈ కేసు కొల్లాపూరుకు సంబంధించినది. నేను అంతయ్య వకీలు వాదించాను ఆ తర్వాత గ్రామంలో శాంతిభద్రతల్ కేసు రాజీ అయింది. అంతయ్య కుమారుడు సాంబయ్య (సర్పంచ్) ద్వారా నాకు తెలిసినదేమంటే పోలీసులు అతనిని బెదిరించారట నా విషయమై.

ఈ కేసులో 15 మంది నిందితులు. అందులో రావు. బసన్న అనేవారు అసలు దొంగపేర్లు. గోపాలరెడ్డి, కృష్ణ, మల్లారెడ్డి, సర్వారావులు కూడా నిందితులు.

నేను తప్పించుకొన్నట్లు, తర్వాత సిద్దిపేట పోలీసు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడైన గూడిపు యాదవరెడ్డి ఉత్తరోత్తరా అప్రూవర్‌గా మారినందున, అతని పేరు తొలగించమని సిద్దిపేట మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఆదేశించారు. అతను తర్వాత ప్రధాన సాక్షి అయ్యాడు.

పోలీసుల చార్జిషీట్ ప్రకారం నిందితులైన సూరవనేని జనార్దనరావు అలియాస్ గోపాలరెడ్డి, కేపెట్ట ఆనందరావు అలియాస్ మల్లారెడ్డి, లంక మురళీమోహన్ రెడ్డి అలియాస్ కృష్ణ వనపర్తి సుధాకర్ అలియాస్ సుబ్బారావులు గిరాయిపల్లి అడవులలో 1975 మే 28వ తేదీ రాత్రి ఎదిగంటలకు సంఘర్షణలో మరణించారట పోలీసులను చూడగానే వారు బాంబులు విసిరేశారట ఈ సంఘర్షణలోనే నలుగురు మరణించినా, నిమ్మనగి మల్లయ్య అలియాస్ యాదయ్య, ముత్యాల బాలయ్య, గుడెం యాదవరెడ్డి పారిపోయారట

తర్వాత మెదక్ జిల్లా జడ్జి తీర్పులో బయటపడిన నలుగురు అసలు సంఘర్షణలో పాల్గొనకపోయి వుండవచ్చునన్నారు.

తాను వస్త్రాలలో వున్నానని, తర్వాత పారిపోయానే కథనాన్ని యాదవరెడ్డి ఆమోదించలేదు కేసు జరుగుతుండగా సీ.ఐ.బి. ప్రముఖుడు లక్ష్మీనరసయ్య పెరోల్‌పై విడుదలై రోజూ పోలీసు స్టేషనుకు వెళ్ళి వస్తుండే వాడు. ఎముక చిట్లగా ఉస్మానియా ఆసుపత్రిలో నాతో పాటు వున్నాడు మేమిద్దరం వరండాలో కూర్చుని మాట్లాడుకున్నప్పుడు ఆయన తనకు తెలిసిన హత్యల విషయం చెప్పాడు ఒకసారి తనను పోలీసు చంపబోయినట్టు కుంటే నేను తప్పించుకొన్నట్టు, తర్వాత సిద్దిపేట పోలీసు అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడైన గూడిపు యాదవరెడ్డి ఉత్తరోత్తరా అప్రూవర్‌గా మారినందున, అతని పేరు తొలగించమని సిద్దిపేట మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఆదేశించారు. అతను తర్వాత ప్రధాన సాక్షి అయ్యాడు.

28వ తేదీన ముడుగు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. లాకప్‌లో పెట్టారు ఎడుగుగా జనార్దనరావు లాకప్‌లో వున్నారు. వక్కిన మురళీమోహన్ రెడ్డి వున్నారు.

"ఇరవై నాల్గవ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు సబ్ ఇన్‌స్పెక్టరు నారాయణరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు బాబయ్య, డి.ఎస్.పి. ఖాన్ వచ్చి లైట్లు ఆర్పివేసి, చేతులకు బేడీలువేసి మాకాయిదుగురిని (జనార్దనరావు, మురళీమోహన్ రెడ్డి, సుధాకరరావు, ఆనందరావు, నేను) లారీలో ఎక్కించారు. ముందొక జీప్, మధ్యన వ్యాన్, వెనుక ఒక జీప్‌లో రాత్రి రెండు గంటలకు అడవి మధ్యకు తీసికెళ్ళారు. అక్కడొక వ్యాన్ పెట్రోమాక్స్ లైట్లు వున్నాయి. మమ్మల్ని దింపి ఒక మైలు దూరం తీసుకెళ్ళి, పన్నుదూరంగా నిలబెట్టారు. మిగిలిన నలుగురిని తీసికెళ్ళి చెట్లకు కట్టివేశారు. నాకు కళ్ళకు గంతలు కట్టారు. వాళ్ళకు కూడా కట్టారు. మిగిలిన వారు నలుగురు విప్లవ నినాదాలిస్తుండగా "సైర్ ఆర్డర్" ఇచ్చారు. సబ్ ఇన్‌స్పెక్టర్ కాల్చడానికి నిరాకరించిన గొంతు వినిపించింది. వెంటనే అతనిని తట్టడమూ, తరువాత అరుపుల్లు తుపాకులు పేల్చిన శబ్దమూ వినిపించింది. నాకు తలది మ్మెక్కించింది. నన్ను వ్యాన్ ఎక్కించారు. సుదర్శనరెడ్డి వచ్చి "ఏ రొట్టె విరిగి నేతిలో పడింది" అన్నాడు నాలో వ్యాన్లో. కట్లు విప్పారు. తలలు వాల్చిన శవాలు చెట్లకు వ్రేలాడుతూ దూరంగా కనిపించాయి ఎవరికి చెప్పకు. చెప్పావో నిన్ను కాల్చేస్తామన్నారు."

గోడెపు యాదవరెడ్డి సాక్ష్యం

"దొంతుల అంతయ్య హత్య కేసులో నన్ను పట్టుకొని ముడుగు అడవులలో నీలగిరి బంగాళాకు తీసికెళ్ళారు. పండబెట్టి బ్లేడ్‌తో కోశారు చేతులు, తొడలు, ఛాతీపై (ఇది కమిషన్‌కు అతను చూపాడు) కోశారు బాధ భరించలేక ఎవరి పేరైనా చెబుతానని అన్నాను తరువాత మరొసారి డాక్ బంగ్లాకు తీసికెళ్ళినప్పుడు మబ్బారావు, కృష్ణ, మల్లారెడ్డిని తెచ్చారు. నన్ను అప్రూవర్‌గా తీసికెళ్ళి పోలీసు స్టేషన్‌లో పెట్టారు. ఆ తరువాత మా వూరి నుంచి మా అమ్మ, మరికొందరు గిరాయిపల్లి అడవులలో వీరిని కాల్చివేసినట్టు చెప్పుకుంటున్నారని తెలియజేసింది.

విజిపతి ప్రత్యక్ష కథనం: హన్మకొండలో హెచ్. ఎస్. సి. పూర్తిచేసి ఇంటర్ చదువుతూ విద్యార్థి యూనియన్‌లో జనార్దనరావు నాయకత్వాన పనిచేస్తూ చదువుకు స్వస్తి చెప్పాను. ఒకసారి రైల్వే కార్మికులతో మాట్లాడుతుండగా నన్ను అరెస్టుచేసి పోలీస్ స్టేషనులో ప్రశ్నించి, రెండురోజులకు వదిలేశారు. మరో 20రోజులకు (1975 జులై 21వ తేదీ) రాత్రి రెండు గంటలకు మా ఇంటోనే నన్ను అరెస్టుచేసి శ్రీలంకలాల వద్దకు తీసుకుపోయారు. అందులో మా ఊరి వారు ఇద్దరున్నారు. అందరిని బాజీపేట పోలీసుస్టేషన్‌లో లాకప్‌లోపెట్టి తర్వాత సిద్దిపేట తీసుకెళ్ళారు. అక్కడ నుంచి దుద్దెడ గ్రామానికి చేరవేశారు. అక్కడ పోలీసు ప్రత్యేక శిబిరం వుంది దుద్దెడ హత్యకేసులో వున్నామంటూ పదినక్సలైట్ పరవస్తు తుపాకి మడంతో వెనుక ఒకటి చరిచాడు తర్వాత ముడుగు అడవులో డాక్ బంగ్లాకు తీసుకెళ్ళారు. అక్కడ పోలీసు జనం కలిసి 150 మంది వరకు వున్నారు మా ముగ్గుర్ని వేరుచేశారు.

చిత్రహింస

నన్ను ఒక గదిలోకి తీసుకెళ్ళి బోర్లా పరుండబెట్టి రెండు కాళ్లు వెనక్కు విరిచి మధ్య ఒక కర్రపెట్టి నలుగురు పోలీసులు చిత్రహింస పెట్టారు. పదినక్సైట్లరు వారాయణరెడ్డి, పదినక్సైట్లరు మదర్శనరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు బాలయ్య ఆధ్వర్యాన ఇదంతా జరిగింది. బాధ భరించలేక ఏడ్చాను రెండు చేతులపైన సిగరెట్‌తో కాల్చారు. (ఆ మచ్చలను శ్రీ భార్గవకు చూపారు కోర్టులో) తొందను పాంట్‌లోకి వదలి మోకాలి వద్ద వీలమందు వద్ద కట్టేశారు. గోకిన గుర్తులు ఇంకా వున్నవి రక్తం కారింది. ఏడ్చాను. కేకలు పెట్టాను. వాంతులైనాయి. ఇంతకూ దుద్దేడ హత్యకేసులో వున్నట్టు ఒప్పుకోమని ఇదంతా చేశారు.

28వ తేదీన ముడుగు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. లాకప్‌లో పెట్టారు ఎడుగుగా జనార్దనరావు లాకప్‌లో వున్నారు. వక్కిన మురళీమోహన్ రెడ్డి వున్నారు.

"ఇరవై నాల్గవ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు పదినక్సైట్లరు నారాయణరెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు బాబయ్య, డి.ఎస్.పి ఖాన్ వచ్చి లైట్లు ఆర్పివేసి, చేతులకు బేడీలువేసి మాకాయిదుగురిని (జనార్దనరావు, మురళీమోహన్ రెడ్డి, సుధాకరరావు, ఆనందరావు, నేను) లారీలో ఎక్కించారు. ముందొక జీప్, మధ్యన వ్యాన్, వెనుక ఒక జీప్‌లో రాత్రి రెండు గంటలకు అడవి మధ్యకు తీసికెళ్ళారు. అక్కడొక వ్యాన్ పెట్రోమాక్స్ లైట్లు వున్నాయి. మమ్మల్ని దింపి ఒక మైలు దూరం తీసుకెళ్ళి, పన్నుదూరంగా నిలబెట్టారు. మిగిలిన నలుగురిని తీసికెళ్ళి చెట్లకు కట్టివేశారు. నాకు కళ్ళకు గంతలు కట్టారు. వాళ్ళకు కూడా కట్టారు. మిగిలిన వారు నలుగురు విప్లవ నినాదాలిస్తుండగా "సైర్ ఆర్డర్" ఇచ్చారు. సబ్ ఇన్‌స్పెక్టర్ కాల్చడానికి నిరాకరించిన గొంతు వినిపించింది. వెంటనే అతనిని తట్టడమూ, తరువాత అరుపుల్లు తుపాకులు పేల్చిన శబ్దమూ వినిపించింది. నాకు తలది మ్మెక్కించింది. నన్ను వ్యాన్ ఎక్కించారు. సుదర్శనరెడ్డి వచ్చి "ఏ రొట్టె విరిగి నేతిలో పడింది" అన్నాడు నాలో వ్యాన్లో. కట్లు విప్పారు. తలలు వాల్చిన శవాలు చెట్లకు వ్రేలాడుతూ దూరంగా కనిపించాయి ఎవరికి చెప్పకు. చెప్పావో నిన్ను కాల్చేస్తామన్నారు."

గోడెపు యాదవరెడ్డి సాక్ష్యం

"దొంతుల అంతయ్య హత్య కేసులో నన్ను పట్టుకొని ముడుగు అడవులో నీలగిరి బంగాళాకు తీసికెళ్ళారు. పండబెట్టి బ్లేడ్‌తో కోశారు చేతులు, తొడలు, ఛాతీపై (ఇది కమిషన్‌కు అతను చూపాడు) కోశారు బాధ భరించలేక ఎవరి పేరైనా చెబుతానని అన్నాను తరువాత మరొసారి డాక్ బంగ్లాకు తీసికెళ్ళినప్పుడు మబ్బారావు, కృష్ణ, మల్లారెడ్డిని తెచ్చారు. నన్ను అప్రూవర్‌గా తీసికెళ్ళి పోలీసు స్టేషన్‌లో పెట్టారు. ఆ తరువాత మా వూరి నుంచి మా అమ్మ, మరికొందరు గిరాయిపల్లి అడవులలో వీరిని కాల్చివేసినట్టు చెప్పుకుంటున్నారని తెలియజేసింది.

విమానంలో వున్న మహిళలు, పిల్లలను విడుదల చేయవలసిందిగా బంగ్లాదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిమేరకు గెరిల్లాలు వీరిని విడుదల చేశారు.

గెరిలాలు అనుమతించగానే ప్రయాణీకుల ఆప్తమ, విచ్చేసిన అధికారులు విమానం వద్దకు వంపారు. ఐదుగురు ప్రయాణీకులు విమానం నుంచి బయటకు రావడానికి ఐదు నిమిషాలు పట్టింది

జపాన్ ప్రభుత్వం తమ కోర్కెలు ఆమోదించేవరకు తాము ఆహారం తీసుకోమని గెరిల్లాలు తొలుత చెప్పారు వారి కోసం బంగ్లా ప్రభుత్వం ఆహారం పంపింది.

విడుదలైన భారతీయ ప్రయాణీకులు జార్జిక్రిస్ ఆయన భార్య, వారి పాప, వారు తిరిగి భారతదేశం రాదలిస్తే అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్టు అధికారులు తెలియజేశారు.

బంగ్లాదేశ్ అధికారి సంప్రతింపులు

నిన్న అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్ వైమానిక దళం అధిపతి, సైనిక శాసనం ఉపప్రధాన పర్యవేక్షకాధికారి ఎయిర్ వైస్ మార్షల్ ఎ జి మహ్మద్ విమానంలోని గెరిల్లాలతో సంప్రతింపులు జరిపారు జపాను ఇవ్వడానికి గెరిల్లాలు కొద్ది విమిషాల సమయం తీసుకున్నట్టు తెలిసింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరించి, తమ కోర్కెల గురించి జపాన్ ప్రభుత్వానికి తెలియజేయాలని విమానం మళ్ళింపుదారులు తొలుత బంగ్లా ప్రభుత్వాన్ని కోరారు. అర్ధరాత్రిలోగా జపాన్ ప్రభుత్వం తమ కోర్కెలకు అనుగుణంగా వ్యవహరించాలని గడువు పెట్టారు.

అంతకుముందు జపాన్ దౌత్య కార్యాలయం ఉద్యోగి ఎయిర్ వైస్ మార్షల్‌తో చర్చలు జరిపి, గెరిల్లాలు పెట్టిన గడువును పొడిగించవలసిందిగా కోరారు.

విమానాన్ని దారిమళ్ళించినవారు జపాన్‌లోని జైళ్ళనుంచి విడుదల చేయించగోరుతున్న ఖైదీలలో ముగ్గురి పేర్లు ఆంలో ఒకరైరా. ఒకేమోటో తకషాషి, తోషిహికో హిడాకా వీరు రెడ్ ఆర్మీ నాయకులు.

శేష్‌గాం విమానాశ్రయాన్ని నీలు చేశారు. దక్షిణ వియత్నాంలో బంగ్లాదేశ్ సైనికులు విమానం చుట్టు కాపలా వున్నారు.

గెరిల్లాల ప్రతిపాదనకు తిరస్కృతి

టోక్యో, సెప్టెంబర్ 29— ఢాకాలో జపాన్ ఎయిర్‌లైనర్‌ను అధీనంలో వుంచుకున్న గెరిల్లాలు జపాన్ జైళ్ళనుంచి విడుదలచేయమని కోరుతున్న తొమ్మిది మంది అతివాదులలో ఒకరు విమానం దారి మళ్ళింపుదారులతో చేరడానికి తిరస్కరించారు.

అతని పేరు తోషియో ఓహ్‌మురా. వయస్సు 34 సంవత్సరాలు. ఢాకాలో విమానం దారి మళ్ళింపుదారులను కలుసుకొనాలని ఆయన కోరడంలేనని ఓహ్ ముర న్యాయవాది టకేషి మట్సుముటో పత్రికలవారికి చెప్పారు. ఆయన ఓహ్ ముర సాన్ జైలులో కలుసుకున్నారు.

అక్టోబర్ 1 నుంచి ధాన్యం, బియ్యం రవాణాపై జోనల్ ఆంక్షల రద్దు

రాష్ట్రాలకు ధాన్య సేకరణ లక్ష్యాల తొలగింపు: ముతకరకం వడ్ల సేకరణ ధర 77కు పెంపుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 — వచ్చేనెల (అక్టోబర్) 1వ తేదీ నుంచి వరిధాన్యం, బియ్యం దేశవ్యాప్తంగా రవాణాపై ఆంక్షలు తొలగించారు.

1977-78 సంవత్సరంలో ఖరీఫ్ పంట విషయంలో ధరలు, సేకరణ విధానాన్ని ప్రకటిస్తూ, వచ్చే నెల 1వ తేదీనుంచి వరి ధాన్యం, బియ్యం రవాణాపై ప్రస్తుతం వున్న జోనల్ ఆంక్షలన్నిటిని ఉపసంహరించడం జరుగుతుందని కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా నేడు ప్రకటించారు.

వస్తు ధాన్యాల ఉత్పత్తిని పెంచవలసిన తక్షణావశ్యకత దృష్ట్యా, 1977-78 సంవత్సరానికి వాటి మద్దతు ధరను క్వింటాల్‌కు 95 రూపాయలనుంచి 125 రూపాయలకు పెంచాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది

వస్తు ధాన్యాలను పండించడానికి వ్యవసాయదారులను ప్రోత్సహించడానికై ఈ నిర్ణయం గైకొన్నట్టు శ్రీ బర్నాలా వివరించారు

వస్తుధాన్యాల పంటకు విత్తులు చల్లడం కొలది రోజులలో జరగనున్న దృష్ట్యా, మరింతగా విస్తృత ప్రాంతాలలో ఈ పంటలు వండించి, వాటికి పాస్పేట్ ఎరువులు, క్రిమిసంహారకరసాయనాలనుఉపయోగించడానికై రైతులకు ఈనిర్ణయం ప్రోత్సాహం కల్పించగలదని ఆశిస్తున్నట్టు ఆయన వివరించారు.

ఈ సంవత్సరం వస్తు ధాన్యాల పంట 55 లక్షల టన్నుల నుంచి, 70 లక్షల టన్నులకు పెరగగలదని ప్రభుత్వం అంచనా వేస్తున్నది

వరి ధాన్యం, బియ్యం దేశ వ్యాప్తంగా రవాణాపై ఆంక్షల తొలగింపు దృష్ట్యా రాష్ట్రాలకు ధాన్యసేకరణకై లక్ష్యాలను నిర్ణయించలేదు

సేకరణకు లక్ష్యాలు విధించని దృష్ట్యా దానికై బోనస్ ప్రసక్తి కూడా లేదని ఆయన పేర్కొన్నారు.

అయితే, గోధుమ పండవిషయంలోవలెనే వరిధాన్యం విషయంలో కూడా ప్రభుత్వం మార్కెట్‌లో కొనుగోలు చేయడం కొనసాగిస్తుంది వరిధాన్యంలో ముతకరకానికి సేకరణ ధర క్వింటాల్‌కు 4 రూపాయల నుంచి 77 రూపాయలకు పెంచడం జరిగింది, ఈ హెచ్చింపును వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సు చేసింది

అయితే బియ్యం విక్రయ ధరను గత సంవత్సరపు స్థాయిలోనే ఉంచడం జరుగుతుంది.

పొట్టి ముతక రకం బియ్యం విక్రయ ధర క్వింటాల్‌కు 135 రూపాయలు పొడుగు ముతక రకం ధర క్వింటాల్‌కు 150 రూపాయలుగా నిర్ణయించారు

ఇక ముతక ధాన్యాల రవాణా ఇప్పటి రీతిలో స్వేచ్ఛగానే కొనసాగుతుంది. వాటి సేకరణ ప్రస్తుతపు ధర క్వింటాలుకు 74 రూపాయలుగానే కొనసాగుతుందని శ్రీ బర్నాలా వివరించారు. వాటి జారీ ధర ప్రస్తుతపు 86 రూపాయలుగానే కొనసాగుతుంది.

వడ్లను ఉప్పుడు బియ్యంగా చేయడానికై క్వింటాలుకు ఐదు రూపాయల వంటున చెల్లించే పద్ధతి 1977-78 సంవత్సరానికి తదుపరి మరి రెండు సంవత్సరాల వరకు కొనసాగుతుంది. దానికి అవసరమైన అడపపు యంత్ర సామాగ్రిని అమర్చుకొనడానికి, పెట్టుబడి పెట్టడానికి రైస్‌మిల్లర్లను ప్రోత్సహించేందుకై ఈ నిర్ణయం గైకొనడం జరిగిందని శ్రీ బర్నాలా వివరించారు

గోధుమల స్వేచ్ఛా రవాణా విషయంలో కలిగిన అనుభవం దృష్ట్యా, బియ్యం స్వేచ్ఛా రవాణాకు అనుమతించడంవల్ల బియ్యం ధరలు పెరగబోవనే ప్రభుత్వం భావిస్తున్నట్టు శ్రీ బర్నాలా వివరించారు

రేషన్ కార్డులపై ప్రస్తుతపు కోటాపద్ధతి కొనసాగుతుంది

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత గైకొన్న ప్రధానమైన ఆర్థిక విధాన నిర్ణయంగా నేటి ప్రకటనను పరిగణించవచ్చు.

ఈ ఖరీఫ్ పండకు ధరలు సేకరణ విధానాన్ని వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సులు, గత వారం చర్చలలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రులు వ్యక్తంచేసిన అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం గైకొన్నట్టు శ్రీ బర్నాలా వివరించారు

జోనల్ అంక్షలను ప్రస్తుత దశలో పూర్తిగా తొలగించడం వాంఛనీయమైనది. ప్రస్తుతపు మంచిలాభాలను నిల్వచేయాలని వ్యవసాయోత్పత్తుల కమిషన్ సూచించింది

కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ జుల్ఫికరుల్లా మొన్న హైదరాబాద్‌లోని రాజభవన్‌లో గవర్నర్ శ్రీమతి ముఖర్జీతో సమావేశం జరిపినప్పటి చిత్రం

జపాన్ విమానం సంఘటన వివరాలు

(1వ పేజీ తరువాయి)

గురు ఆస్వస్థులుగా వున్నారు వీరిలో ఒక పసిబిడ్డతోసహా ముగ్గురు భారత జాతీయులు కాగా, మిగిలినవారు అమెరికన్స్. వారిని విమానాశ్రయం లాంజ్‌లోనికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేసినట్టు బి. ఎస్. ఎస్. వార్తాసంస్థ తెలియజేసింది.

విమానంలో వున్న మహిళలు, పిల్లలను విడుదల చేయవలసిందిగా బంగ్లాదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిమేరకు గెరిల్లాలు వీరిని విడుదల చేశారు.

గెరిలాలు అనుమతించగానే ప్రయాణీకుల ఆప్తమ, విచ్చేసిన అధికారులు విమానం వద్దకు వంపారు. ఐదుగురు ప్రయాణీకులు విమానం నుంచి బయటకు రావడానికి ఐదు నిమిషాలు పట్టింది

జపాన్ ప్రభుత్వం తమ కోర్కెలు ఆమోదించేవరకు తాము ఆహారం తీసుకోమని గెరిల్లాలు తొలుత చెప్పారు వారి కోసం బంగ్లా ప్రభుత్వం ఆహారం పంపింది.

విడుదలైన భారతీయ ప్రయాణీకులు జార్జిక్రిస్ ఆయన భార్య, వారి పాప, వారు తిరిగి భారతదేశం రాదలిస్తే అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్టు అధికారులు తెలియజేశారు.

బంగ్లాదేశ్ అధికారి సంప్రతింపులు

నిన్న అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్ వైమానిక దళం అధిపతి, సైనిక శాసనం ఉపప్రధాన పర్యవేక్షకాధికారి ఎయిర్ వైస్ మార్షల్ ఎ జి మహ్మద్ విమానంలోని గెరిల్లాలతో సంప్రతింపులు జరిపారు జపాను ఇవ్వడానికి గెరిల్లాలు కొద్ది విమిషాల సమయం తీసుకున్నట్టు తెలిసింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరించి, తమ కోర్కెల గురించి జపాన్ ప్రభుత్వానికి తెలియజేయాలని విమానం మళ్ళింపుదారులు తొలుత బంగ్లా ప్రభుత్వాన్ని కోరారు. అర్ధరాత్రిలోగా జపాన్ ప్రభుత్వం తమ కోర్కెలకు అనుగుణంగా వ్యవహరించాలని గడువు పెట్టారు.

అంతకుముందు జపాన్ దౌత్య కార్యాలయం ఉద్యోగి ఎయిర్ వైస్ మార్షల్‌తో చర్చలు జరిపి, గెరిల్లాలు పెట్టిన గడువును పొడిగించవలసిందిగా కోరారు.

విమానాన్ని దారిమళ్ళించినవారు జపాన్‌లోని జైళ్ళనుంచి విడుదల చేయించగోరుతున్న ఖైదీలలో ముగ్గురి పేర్లు ఆంలో ఒకరైరా. ఒకేమోటో తకషాషి, తోషిహికో హిడాకా వీరు రెడ్ ఆర్మీ నాయకులు.

శేష్‌గాం విమానాశ్రయాన్ని నీలు చేశారు. దక్షిణ వియత్నాంలో బంగ్లాదేశ్ సైనికులు విమానం చుట్టు కాపలా వున్నారు.

మద్యనిషేధం అమలుకు దృఢ నిర్ణయానికై రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28— మద్యనిషేధం అమలుపరిచినపుడు ఎక్సైజ్ ఆదాయంలో ఏర్పడే నష్టంపై "వాస్తవిక దృక్పథంతోకూడిన అంచనా"లను తయారు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ కోరింది నష్టాన్ని భర్తీ చేయడానికి నిర్దిష్టమయిన చర్యలను రూపొందించవలసిందిగా కూడా కోరడం జరిగింది

వాలుగు సంవత్సరాలలోగా మద్యనిషేధాన్ని దశలవారీగా అమలు జరపడంపై దృఢ నిర్ణయాన్ని గైకొనవలసిందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన లేఖలలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కోరింది

అవసరపు కేంద్ర సహాయానికై రాష్ట్ర ప్రభుత్వాలు పంపే నివేదికలను ఏడవ ఫైనాన్స్ కమిషన్ ముందుంచడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన లేఖలలో పేర్కొనడం జరిగింది

దేశవ్యాప్తంగా పూర్తి మద్యనిషేధాన్ని అమలు జరిపితే ఎక్సైజ్ ఆదాయంలో 450 కోట్ల రూపాయల వరకు నష్టం వుంటుందని అంచనా

పూర్తి మద్యనిషేధ లక్ష్యాన్ని సాధించడానికై రాష్ట్ర ప్రభుత్వాలు చేసే కృషికి ఎక్సైజ్ ఆదాయంలో ఏర్పడే నష్టం అడ్డురాకూడదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ ఏ.పి. చందర్ పేర్కొన్నారు.

మద్యనిషేధ కార్యక్రమాలను విజయవంతంగాను, పటిష్టంగాను అమలు జరపడానికై ఎక్సైజ్ విధానాలకు, పరిపాలనా యంత్రాంగానికి మధ్య సమన్వయం అవసరమని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలలో డాక్టర్ చందర్ ఉద్ఘాటించారు.

అవినీతి ఆరోపణలపై పంజాబ్ మాజీ మంత్రి శ్రీ యశ్ అరెస్టు

జలంధర్, సెప్టెంబర్ 28— పంజాబ్ ఎక్సైజ్, టాక్సేషన్ శాఖ మాజీ మంత్రి శ్రీ యశ్‌ను భాతిండా జిల్లా విమా విభాగం అధికారులు నేడిక్కడ అరెస్టు చేశారు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో కొత్తగా నమోదైన కేసును పురస్కరించుకొని ఈ అరెస్టు చేశారు

అనేకమంది మాజీ మంత్రులపై లూధియానాలో నమోదు చేసిన కేసులలో శ్రీ యశ్ ఇంతకుముందు యాంటిసిపేటరీ బెయిలుపొంది ఉన్నారు.

అవినీతి నిరోధకచట్టం, భారతీయ శిక్షాస్మృతిలోని అనేక ఇతర సెక్షన్ల క్రింద ఈయనను అరెస్టుచేశారు

అమెరికా రాయబారి ప్రకటనపై సమితిలో పాకిస్తాన్ ఆగ్రహం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 28— భారత ఉపఖండంలో భారతదేశం పాత్రకు ప్రాధాన్యం కలదని న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి వ్యక్తంచేసిన అభిప్రాయాలు పాకిస్తాన్‌కు ఆగ్రహం కలిగించాయి

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాంతీయ ఆధిపత్యం ఆధిక్యతఅనేవి శాంతికి దోహదకరం కాదని పాక్ విదేశాంగ శాఖ కార్యదర్శి అగాషాహి అన్నారు

"దక్షిణ ఆసియాలో భారత దేశానికి ప్రాధాన్యాన్ని ఆపాదిస్తూ న్యూఢిల్లీలో అమెరికా రాయబారి రాబర్ట్ గొహిన్ చేసిన ప్రకటనను నేను గర్హించక తప్పదు" అని ఆయన అన్నారు

శ్రీ చెరుకూరి రాఘవేంద్రరావు మృతి

విజయవాడ, సెప్టెంబరు 28 — విజయా పిక్చర్స్ భాగస్వామి శ్రీ చెరుకూరి పూర్ణచంద్రరావు మూడవ కుమారుడు శ్రీ చెరుకూరి రాఘవేంద్రరావు (బుజ్జి) నేటి మధ్యాహ్నం ఇక్కడ ఆకస్మికంగా మృతి చెందారు

శ్రీ రాఘవేంద్రరావు వయస్సు 38 సంవత్సరాలు ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు కుమారుడు వున్నారు

విజయా పిక్చర్స్ స్థాపించి దుర్గాకళా మందిరం నిర్మించి శ్రీ రాఘవేంద్రరావు భౌతిక కాయాన్ని సందర్శించి, ఆయనకు తమ శ్రద్ధాంజలి ఘటించారు

శ్రీ రాఘవేంద్రరావు మృతికి సంతాప సూచకంగా నేడు పట్టణంలోని రెండవ ఆట సినిమాలు రద్దుచేశారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాణిజ్యపు పన్నులు, సమాచార శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు మొన్న న్యూఢిల్లీలో రేడియో, సమాచార మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీతో చర్చలు జరిపినప్పటి చిత్రం

ఐ.టి.ఐ. లో రద్దీ ఎక్కువ కావడంతో పెద్ద ఎత్తున దొంగమార్కుల జాబితాల సృష్టి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 28— దొంగ మార్కుల సర్టిఫికెట్లతో ఐ.టి.ఐ.లో చేరడం ఈ ఏడు ఎన్నడూ లేనంతగా పెరిగినట్టు కనిపిస్తున్నది విజయవాడ ఐ.టి.ఐ.లో దొంగమార్కులతో ప్రవేశం సంపాదించడానికి ప్రయత్నించిన 38 మంది విద్యార్థులను అధికారులు పట్టుకున్నారు

ఎనిమిదవ తరగతి మార్కుల విషయంలోనే నకిలీ జాబితాలను సమర్పించడం జరిగింది. కొన్ని సందర్భాలలో మార్కులను రెట్టింపుచేసి పోర్జరీ సర్టిఫికెట్లు సమర్పించగా మరికొందరు అసలు స్కూలులో చదవకుండానే చదివినట్టు సర్టిఫికెట్లు పుట్టించారు

నకిలీ సర్టిఫికెట్లపై పాఠశాలల రబ్బరు స్టాంపు హెడ్మాస్టర్ల సంతకాలు (ఫోర్జరీలు) వున్నాయి ఎనిమిదవ త

టేబుల్ టెన్నిస్ పోటీలు

సౌత్‌జోన్ ఛాంపియన్‌షిప్ నాగపూర్ జట్టు కైవసం

వార్ధా, సెప్టెంబరు 29 — కర్నాటక యూనివర్శిటీ ఆవరణలో జరుగుతున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలలో మహిళల విభాగంలో గత సంవత్సరం రన్నర్స్ అయిన నాగపూర్ జట్టు ఛాంపియన్ షిప్‌ను కైవసంచేసుకుంది. ఫైనల్స్ మ్యాచ్‌లో నాగ్‌పూర్, శివాజీ యూనివర్శిటీ జట్టుపై 3-0 పోయ్కాడు ఆధిక్యతతో గెలుపొందింది.

విన్న ఇక్కడ ముగిసిన దక్షిణమండలం టేబుల్ టెన్నిస్ పోటీలలో పురుషుల విభాగంలో గత సంవత్సరం సెమి ఫైనల్స్‌లో ఓడిపోయిన బొంబాయిజట్టు గత సంవత్సరం రన్నర్స్ అయిన బెంగుళూరు జట్టును 5-3 పోయ్కాడు తేడాతో ఓడించి, ఛాంపియన్ షిప్‌ను గెల్చుకుంది.

బిలియర్డ్స్ పోటీలు

బెంగుళూరు, సెప్టెంబర్ 29 — స్థానిక ఐ. టి. ఐ. ఆఫీసర్స్ క్లబ్ నిర్వహిస్తున్న బిలియర్డ్స్ పోటీలలో ప్రముఖ భారతీయ ఆటగాడు అరవింద్ పావూర్‌ను 2156 - 1543 పాయింట్ల తేడాతో ఓడించి శ్రీలంకకు చెందిన ప్రపంచ మాజీ ఛాంపియన్‌లఫీర్ ఛాంపియన్ షిప్‌ను గెల్చుకున్నారు.

విఠల్ ట్రోఫీ
ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, సెప్టెంబర్ 29 — విఠల్ ట్రోఫీ కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలలో నిన్న సాయంత్రం జరిగిన పైనల్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ లెవెన్ జట్టుపై ఎర్నాకుళం లెవెన్ జట్టు 2-0 గోల్స్ ఆధ్యితతో విజయం సాధించింది. ఈ రెండు గోల్స్‌ను ఎర్నాకుళంజట్టు అట రెండవ వగంలో సాధించింది.

ఐ.ఎఫ్.ఎ. షీల్డ్ ఫుట్‌బాల్

కలకత్తా, సెప్టెంబరు 29— ఐ.ఎఫ్.ఎ. షీల్డ్ కోసం ఇక్కడ జరుగుతున్న ఫుట్‌బాల్ పోటీలలో పైనల్స్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టును 1-0 గోల్ తేడాతో ఓడించి మోహన్ బగన్ జట్టు షీల్డును సంపాదించింది. మోహన్ బగన్ జట్టు ఈ షీల్డును గెలువడం ఇది 11వసారి.

బాస్కెట్‌బాల్ పోటీలు

మద్రాసు, సెప్టెంబరు 29 — ఇక్కడ జరుగుతున్న అంతర్ రైల్వే బాస్కెట్ బాల్ పోటీలలో గ్రూపు "బి" లీగ్ మ్యాచ్‌లో డీపెల్ లోకోమోటివ్‌వర్క్సు వారణాసిపై పదరన్ రైల్వే జట్టు 108-59 పాయింట్ల తేడాతో గెలుపొందింది.

మరొక గ్రూప్ "బి" మ్యాచ్‌లో సెంట్రల్ రైల్వే చేతిలో 172-42 పాయింట్ల తేడాతో రైల్వే బోర్డు పరాజయంపొందింది.

దక్కన్ లెవెన్-బంగ్లాదేశ్ల
మధ్య క్రికెట్ మ్యాచ్

ఢాకా, సెప్టెంబర్ 29— వచ్చే సంవత్సరం జనవరి 31వ తేదీన హైదరాబాద్‌కు చెందిన దక్కన్ లెవెన్, బంగ్లాదేశ్ లెవెన్ జట్లమధ్య ఒకరోజు క్రికెట్ మ్యాచ్ జరుగనున్నట్టు విన్న ఇక్కడ ఒక ఇంగ్లీషు దైనిక ప్రకటించింది.

భారత జట్టు మాజీ కెప్టెన్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ దక్కన్ లెవెన్ జట్టుకు నాయకత్వం వహిస్తారు.

మంగళగిరివద్ద 18 కోట్ల ఖర్చుతో ఐదువేల గృహాల నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 29 — పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో వుంచుకొని గుంటూరు జిల్లా మంగళగిరివద్ద అయిదువేల గృహాలను నిర్మించే సమగ్ర గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించి కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి సంస్థకు పంపినట్టు రాష్ట్ర గృహ నిర్మాణ, మునిసిపల్ శాఖ కార్యదర్శి శ్రీ జి.వి. రామకృష్ణ నిన్న సచివాలయంలో విలేకరులకు తెలియజేశారు.

అయిదు వేల ఇళ్ళను నిర్మించే పథకంతోపాటు, మరో అయిదు వేల నివేశన స్థలాలను ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా వున్నట్టు ఆయన చెప్పారు. ఈ సమగ్ర పథకానికి 18 కోట్ల రూపాయల మేరకు ఖర్చుకాగలదని, ప్రతి రాష్ట్రంలోను ఒక చోట సమగ్ర గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టాలన్న "హడ్‌కో" అభీష్టం ప్రకారమే ఈ పథకాన్ని రూపొందించి పంపినట్టు, ఇటువంటి పథకం ఆగ్రావద్ద కూడా చేపట్టినట్టు ఆయన తెలిపారు.

ఈ గృహసముదాయంలో అల్పాదాయ, మధ్యాదాయ, ఆర్థికంగా బలహీనవర్గాలకు ఇళ్ళను నిర్మిస్తారని, వాయిదాల చెల్లింపు పద్ధతిపై వీటిని కేటాయిస్తారని ఆయన చెప్పారు. విజయవాడలో రైలు వాగన్ల కర్మాగారం, మంగళగిరి సమీపంలో విశ్వవిద్యాలయం వున్నందున, భవిష్యత్‌లో పైర్ల ఫ్యాక్టరీలోపాటు వివిధ పరిశ్రమల స్థాపనకు అవకాశం వున్నందున ఈ ప్రతిపాదనను పంపినట్టు ఆయన తెలిపారు.

జంటనగరాలలో ఆటోరిక్షాల బంద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 29 — జంటనగరాలలో ఆటోరిక్షాలు రోడ్లపై అదృశ్యమయ్యాయి.

ఆటో మీటరు రేట్లు పెంచినట్టు నిన్ననే ప్రభుత్వం ప్రకటించినా, ఇలా జరగడం పట్ల పౌరులు విస్తుపోతున్నారు.

పెంచిన రేట్లు తాము కోరినట్టుగా లేవని అందుకు నిరసనగా ఆటోం బంద్ కార్యక్రమం చేపట్టినట్టు వారు చెప్పారు.

మద్రాసులో '77' పానీయం లాంఛనంగా విడుదల

మద్రాసు, సెప్టెంబరు 29—అమెరికన్ కోకాకోలాకు బదులుగా తయారుచేసిన "77" ను పరీక్షకోసం మద్రాసులో మోడర్న్ బేకరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలాప్రసాద్ నిన్న లాంఛనంగా ప్రవేశపెట్టారు.

బాటిల్లర్లకో, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మొత్తం దేశంలోని 22మంది కోకాకోలా బాటిల్లర్లలో 17 మంది ఈ కొత్తపానీయాన్ని మార్కెట్ చేయడానికి ముందుకు వచ్చారని శ్రీ ప్రసాద్ చెప్పారు.

వర్షఋతువులో విదేశీ యాత్రికుల వెల్లువ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29— ఈ ఏడాది వర్షాకాలంలో, కురిసిన చోట విపరీతంగా వర్షాలు కురిసి, లేచిచోట బొత్తిగా లేక అంతటా అందరికీ ఆశాభంగమే కలిగినప్పటికి, వర్షాకాలంలో మన దేశానికి విదేశీ యాత్రికుల రాకమాత్రం ఎంతో ప్రోత్సాహకరంగా, ఆశజనకంగా వున్నది. ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి వినోద యాత్రికులు పెద్ద సంఖ్యలో మన దేశాన్ని సందర్శించినట్టు ఒక అధికార ప్రకటన పేర్కొన్నది.

ఈ ఏడాది జూన్ మొదలు ఆగస్టు నెలవరకు వర్షాకాలం మూడు నెలలో మున్నెన్నడూ లేనంత హెచ్చుగా 1.5 లక్షలమంది విదేశీ వినోద పర్యాటకులు ఇండియా సందర్శించారు. ఈ సంఖ్య క్రిందటి ఏడాది ఇదే కాలంలో దేశంలో పర్యటించిన విదేశీ వినోద యాత్రికుల సంఖ్యకంటె 21 శాతం ఎక్కువ.

కేవలం గత ఆగస్టు నెలలోనే అంతకుముందు సంవత్సరం ఆగస్టు నెలలోకన్న 25 శాతం అధిక సంఖ్యలో వినోద యాత్రికులు మన దేశాన్ని సందర్శించారు. గత ఆగస్టులో 55,615 మంది విదేశీ వినోద యాత్రికులు మన దేశాన్ని సందర్శించగా అంతకుముందు సంవత్సరం 44,421 మంది మాత్రమే సందర్శించారు.

అక్టోబరు రెండునుంచి గ్రామీణ ఆరోగ్య రక్షణ పథకం అమలు

కేంద్ర మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటన

పూనె, సెప్టెంబరు 29— వచ్చే అక్టోబరు రెండవతేదీ గాంధి జయంతి దినోత్సవం నాడు కేంద్ర "జనస్వాస్థ్య రక్ష యోజన" (గ్రామీణ ఆరోగ్య రక్షణ పథకం) ప్రారంభించడం జరుగుతుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న చెప్పారు. ఆరోజున దాదాపు 777 ఆరోగ్య సమితులను ఏర్పాటు చేస్తారు.

ఈ పథకం ఉద్దేశం, దేశీయ వైద్య వ్యవస్థలు ప్రతి గృహానికి అందుబాటులో వుండేటట్టు చేయడమని, ప్రతి గ్రామానికి గాని, కొన్ని గ్రామాలకు కలిపి గాని, "గ్రామ స్వాస్థ్య రక్షిక" (గ్రామీణ ఆరోగ్య రక్షకుడు) వుండే విధంగా ప్రజారోగ్య సర్వీసు కొత్తవ్యవస్థను రూపొందించడానికి, పూర్తి హంగులతో ప్రజారోగ్య కేంద్రాల ఏర్పాటును ఈ పథకం ఉద్దేశించినట్టిదని శ్రీ రాజ్‌నారాయణ్ ఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆ పథకాన్ని ఆమోదించిందని ఆయన చెప్పారు. దేశీయ వైద్యాన్ని ప్రోత్సహించవలసిన అవసరం గురించి ఇంతకుముందు ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ వాస్తవానికి ప్రయత్నించినదని మంత్రి చెప్పారు.

దేశంలోని ప్రతి జిల్లాలోను అటువంటి ఆరోగ్య బ్లాక్ వుంటుందని, దానితోపాటు బాధపడుతున్న లక్షలాది ప్రజలకు చికిత్స చేయడానికి దాదాపు 318 సంచార వైద్యాలయాలు వుంటాయని శ్రీ రాజ్‌నారాయణ్ తెలియజేశారు.

వచ్చే మూడు సంవత్సరాలలోగాని, అప్పటికిగాని దేశంలోని జనాభా అంతటికి ఆ పథకం వర్తింపజేయాలని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

"స్వాస్థ్య రక్షిక"లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తారని కూడా శ్రీ రాజ్‌నారాయణ్ తెలియజేశారు.

విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 25కు పెరుగుదల

కౌలాలంపూర్, సెప్టెంబర్ 29—మొన్న రాత్రి కౌలాలంపూర్ వద్ద జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం కూలిపోయిన దుర్ఘటనలో మరణించిన వారిసంఖ్య 25కు పెరిగింది.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన జనతా ప్రభుత్వం

—శ్రీ వై. బి. చవాన్ ఆరోపణ

పాట్నా, సెప్టెంబరు 29— ఎవరి మద్దతుతో అయితే అధికారంలోకి వచ్చారో, అట్టి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి చవాన్ ఆరోపించారు.

ఒరాహియా, లక్ష్మీపరాయ్‌లలో రెండు బహిరంగ సభలలో ప్రసంగిస్తూ, జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుంచి కాంగ్రెసు నాయకులపై కమిషన్లను నియమించడం మినహా మరేమి చేయలేదని ఆయన చెప్పారు.

కాంగ్రెసు పరిపాలన కాలంలోకంటే ఇప్పుడే ప్రజల సమస్యలు ఎక్కువయ్యాయని ఆయన విమర్శించారు.

అంతఃకలహాలవల్ల, చేసిన తప్పుల వల్ల జనతా పార్టీ ప్రభుత్వం పతనం కాకతప్పదని, ప్రభుత్వంపట్ల ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని శ్రీ చవాన్ చెప్పారు.

ఒరాహియా, బెల్చి సంఘటనల గురించి ప్రస్తావించి, ఆటువంటి సంఘటనలు ఒక్క బీహార్‌లోనే కాక, దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు హరిజనులు, బలహీనవర్గాలపై అత్యాచారాల సంఖ్య పెరుగుతున్నదని, రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

ఈ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలను గైకొనడం లేదని ఆయన విమర్శించారు.

జనతా రాష్ట్ర సంఘం తిరిగి విస్తరణావకాశం

—పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 29— అక్టోబర్ 14వ తేదీనుంచి అహ్మదాబాద్‌లో జరిగే జనతా పార్టీ కార్యవర్గం సమావేశం తరువాత ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాలని భావిస్తున్నట్టు జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నాందేడ్ వెడుతూ నిన్న ఇక్కడ కొంచెంసేపు ఆగినప్పుడు తెలియజేశారు.

రాష్ట్ర జనతా నాయకులతో సంప్రతింపులు జరిపిన తర్వాత రాష్ట్ర జనతా పార్టీ అడ్‌హాక్ కమిటీలో మరికొందరు సభ్యులను చేర్చుకొనడం జరుగుతుందని ఆయన చెప్పారు. అడ్‌హాక్ కమిటీలో అన్ని ప్రాంతాలవారికి ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా, కమిటీని పటిష్ఠం చేయాలనేది ముఖ్యోద్దేశమని ఆయన వివరించారు.

దక్షిణాన జనతాపార్టీ పటిష్ఠంగా ఉండకపోవడానికి అనేక కారణాలున్నాయని ఆయన అన్నారు. దక్షిణాదిలో పార్టీ బలపడకపోవడానికి రాష్ట్రప్రభుత్వాలు అనేక ప్రజోపకరమైన పనులు చేసినందువల్ల నేనా అని ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నతో ఆయన ఏకీభవించలేదు. అంతే కాక, ఉత్తరాదిలోకంటే దక్షిణాదిలోని రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక ఆరోపణలున్నాయని ఆయన అన్నారు.

దక్షిణాదిన జనతా పార్టీ ప్రణాళిక ఏమిటని అడగగా, ఎన్నికల ప్రణాళికలో తెలియపరచిన దాని ద్వారా ప్రజలకు సన్నిహితం కావడమే తమ ప్రణాళికగా ఆయనచెబుతూ స్వాతంత్ర్యం, సమానత్వం కలిగిన సమాజాన్ని నెలకొల్పడమే తమ లక్ష్యమని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

శ్రీమతి నందినీ సత్పతి, శ్రీమతి ఇందిరాగాంధిపై ఆడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మివ్వడానికి నిరాకరించారు. ప్రత విషయంలోనూ, శ్రీమతి గాంధి అభిప్రాయాలపై వ్యాఖ్యానించడానికి ఇష్టం లేదని ఆయన అన్నారు.

రేవాసాలో అత్యాచారాలు

పోలీసులు కొట్టడం వల్లనే భన్వార్‌సింగ్ అమ్మమ్మ మృతి

చండీగఢ్, సెప్టెంబరు 29-శ్రీ భన్వార్ సింగ్‌ను వట్టుకోఎండంలో నివలమైన పోలీసులు రేవాసాలోని వారి ఇంటిలో అప్పటి డి. ఎస్. పి. మనోహర్‌లాల్ తన్నడం వల్ల, కొట్టడంవల్ల శ్రీ భన్వార్‌సింగ్ 88 సంవత్సరాల అమ్మమ్మ చనిపోయినట్టు రేవాసాలో పోలీసు అత్యాచారాలపై విచారణ జరుపుతున్న శ్రీ ఎస్. బి. కపూర్ ఏకసభ్య కమిషన్ ఎదుట బాధితుడు గురైన వారి తరపు న్యాయవాది చెప్పారు.

న్యాయవాది శ్రీ ఎస్. ఎస్. రాథోరె వాదనలను మొన్నకొనసాగిస్తూ ఆ విషయం చెప్పారు.

1974 ఏప్రిల్ మూడవ తేదీ నుంచి ప్రారంభమయ్యేపరీక్షలకు శ్రీభన్వార్ సింగ్ హాజరుకాకుండా చేయడంలో విఫలమైన హరియానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ కుమారుడు శ్రీ మరేందర్ సింగ్, పోలీసులు శ్రీ భన్వార్‌సింగ్‌ను డిటెయిన్ చేయడానికి ఒక పథకం ఆలోచించి, శ్రీ భన్వార్ సింగ్‌ను అరెస్టుచేసి మరునాడు భివానీలో తన ఎదుట హాజరుపరచమని ఎస్. హెచ్. ఓ.ను శ్రీ మరేందర్‌సింగ్ ఆదేశించినట్లు శ్రీ రాథోరె వాదించాడు.

శ్రీ భన్వార్ సింగ్ అమ్మమ్మ శ్రీమతి రామ్‌జోత్ 1974 ఏప్రిల్ రెండవ తేదీ ఉదయం సజీవంగా వున్నట్టు మరొక సాక్షి శ్రీ కుందన్ సింగ్ మొన్న చెప్పారు.

సాక్ష్యాలను బట్టి శ్రీమతి రామ్‌జోత్ ఏప్రిల్ రెండవ తేదీన సజీవంగా వున్నారని, ఆ తరువాత పోలీసులు చెప్పినట్టు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితిలో లేరని రుజువైందని శ్రీ రాథోరె వాదించారు.

ఆ కథను త్రోసిపుచ్చినట్టయితే, కొట్టిన తరువాత పోలీసులు ఆమెపై పెట్రోల్‌గాని, కిరోసిన్‌గాని పోసి తగులబెట్టి వుంటారని శ్రీ రాథోరె చెప్పారు.

శ్రీమతి రామ్‌జోత్ అంత్యక్రియల సమయంలో ఎస్. పి., డి. ఎస్. పి., ఎస్. హెచ్. ఓలు హాజరుకావడం, శ్రీమతి రామ్‌జోత్ భౌతికకాయాన్ని పోలీసులు దహనం చేశారన్న వాదనను బలపరుస్తున్నదని న్యాయవాది చెప్పారు.

అయిదవ ప్రణాళికాంతంలోగా రాష్ట్రంలో బస్సురూట్లజాతీయకరణ

విజయనగరంలో మంత్రి హనుమయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, సెప్టెంబర్ 29 — రాష్ట్రంలోబస్సురూట్ల జాతీయీకరణ అయిదవ ప్రణాళికాంతంలోగా పూర్తికాగలదని రవాణాశాఖ మంత్రి శ్రీ చేట్రోలు హనుమయ్య ప్రకటించారు.

విజయనగరంలో పన్నెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించాలని సంకల్పించిన బస్సు డిపోకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రసంగిస్తూ మంత్రిపైవిధంగా అన్నారు.

కొత్తగా నిర్మించనున్న ఈ బస్సు డిపోలో దాదాపు వంద బస్సుల నిర్వహణకు వసతి కల్పించడం జరుగుతుందని, బస్సులను పరిశుభ్రంగా వుంచడానికి సర్వమంగా నిర్వహించడానికి అవసరమైన ఆధునిక సౌకర్యాలను ఈ డిపోలో సమకూర్చడం జరుగుతుందని మంత్రి అన్నారు.

దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించాలని తలపెట్టిన రీజనల్ వర్క్‌షాపు నిర్మాణానికి వచ్చే నెలఖరులోగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని శ్రీ హనుమయ్య హామీ ఇచ్చారు. ఈ రీజనల్ వర్క్‌షాప్ నిర్మాణం వచ్చే దాదాపు రెండు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

సభకు అధ్యక్షత వహించిన ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ పి. నరసింగరావు ప్రసంగిస్తూ, ప్రయాణీకులకు మరింత సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఆర్. టి. సి సిబ్బంది ప్రయాణీకులపట్ల మరింత మర్యాదగా ప్రవర్తించేలా చూడగలమని హామీ ఇచ్చారు.

సర్వశ్రీ ఎ. అప్పన్నదొర, పి. సాంబశివరాజు, వసంత నాగేశ్వరరావు (అందుబాటులోలేనట్లు) శ్రీ పి. ఆనందగజపతిరాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీ పి. ప్రభాకరరావు స్వాగతం చెప్పారు. జాయింట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. వి. అనంత వందన సమర్పణ కావించారు.

తాలూకాలలో పనిచేసే పత్రికా విలేకరులకు బస్సుపాస్‌లలో కన్సెషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తిచేస్తూ, స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ మోకర అప్పారావు మంత్రి శ్రీ హనుమయ్యకు వినతి పత్రం సమర్పించారు.

"రాజ్యాంగాన్ని తిరిగి విచ్ఛిన్నం చేయడానికి అనుమతించబోము"

న్యూయార్క్ సభలో శ్రీ వాజ్‌పాయి స్పష్టీకరణ

న్యూయార్క్, సెప్టెంబరు 29 — ఆత్యయిక ఎలిసితి కాలంలో జరిగిన పద్ధతిలో రాజ్యాంగాన్ని తిరిగి విచ్ఛిన్నం చేయడానికి అనుమతించబోదనని దీక్షతో వున్నట్టు విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయి మొన్న ఇక్కడ నొక్కి వక్కాణించారు.

అమెరికాలోని భారతీయుల సంఘం గత రాత్రి ఏర్పాటుచేసిన విందు సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వాజ్‌పాయి ఆ విషయం చెప్పారు. భారతదేశం, అమెరికాల రెండింటికి సమానమైన ప్రజాస్వామిక విలువలను కాపాడేటట్టు చూడాలని సమష్టి బాధ్యతగా వుండాలని ఆయన అన్నారు.

ఇండో - అమెరికన్ సంబంధాలను గురించి మాట్లాడుతూ, మామూలు స్నేహ ఒప్పందాలు, వాణిజ్య ఒప్పందాల కంటే, ఉభయ దేశాల ప్రజలమధ్య వున్న సంబంధం మరింత గాఢమైందని ఆయనఅన్నారు.

ఐక్యరాజ్య సమితిలోకి హిందీని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారా? అనిఅడిగిన ప్రశ్నకు. సమితి సమావేశంలో హిందీలో మాట్లాడడానికి తాను ఇష్టపడతానని, కాని, ఆ విధంగా చేయగలనో లేదో చెప్పజాలనని, దక్షిణ భారతదేశంపై హిందీని బలవంతంగా రుద్దేసమస్య లేదని ఆయన చెప్పారు. ఇంగ్లీషు బదులుసుకొన్నవారికి ఇంగ్లీషు భాషను ఉపయోగించుకో వాలన్న వారికి, ఆ విధంగా చేయడానికి స్వేచ్ఛ వుందని శ్రీ వాజ్‌పాయి చెప్పారు.

హిందీలో మాట్లాడడానికి ఎవరికైనా ఇష్టంలేకపోతే అతనిని బలవంతంచేయడం జరగదని ఇంగ్లీషులో మాట్లాడడం కంటే తమిళంలో మాట్లాడడం తనకు యిష్టమని ఆయన చెప్పారు.

గతంలో ఆమోదించిన భాషావిధానాన్ని కొనసాగించాలని జనతా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలియచేశారు

రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు

రాజకీయ అధికార వికేంద్రీకరణ పట్ల ప్రభుత్వానికి విశ్వాసం వుందని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ వాజ్‌పాయి చెప్పారు.

స్వర్ణ నియంత్రణ చట్టంపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన

బెంగుళూరు, సెప్టెంబర్ 29 — 1968 స్వర్ణనియంత్రణ చట్టాన్ని కొనసాగించాలా లేక దానిని సవరించాలా అన్న అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ జుల్ఫీ కరుల్లా నిన్న ఇక్కడ చెప్పారు.

ఆర్డినెన్సు రద్దుకు మధ్యప్రదేశ్ కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తి

భోపాల్, సెప్టెంబరు 29— అల్లరులను నివారించడానికి ఏ వ్యక్తినైనా మూడు నెలల నిర్బంధంలో వుంచే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికి ఇస్తూ మొన్న ఇక్కడ జారీచేసిన ఆర్డినెన్సును మధ్యప్రదేశ్‌కు చెందిన అయిదుగురు కాంగ్రెసు వాదులు తీవ్రంగా విమర్శించారు.

ఈ ఆర్డినెన్సును జారీ చేయడం ద్వారా విచారణ లేకుండా ఎవరినీ అరెస్టు చేయమని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని జనతా ప్రభుత్వం వెనక్కు తీసుకుంటున్నదని వారు చెప్పారు.

పొరస్వేచ్ఛపై బహిరంగంగా దాడి జరపడానికి ఈ చర్యగైకొనడం జరిగిందని, ఎమ్. పి. సి. సి ప్రధాన కార్యదర్శులు డాక్టర్ తుమన్‌లాల్, శ్రీ అరవింద్ నెతమ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. దీనిని "మినీ మీసా"గా వారు అభివర్ణించారు.

ఈ ఆర్డినెన్సును దురదృష్టకరమైనదిగా పేర్కొంటూ, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ శాసన సభ్యులు శ్రీ మోతీలాల్ వోహ్రా, శ్రీ యజ్ఞదత్త శర్మ, శ్రీ శివధానుశర్మ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

రు. 5,000/- ఆకర్షణీయమైన బహుమతి

దీపావళి బంపర్ ఆఫర్ ఎంట్రీఫీజు లేదు.

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (ఏదైనా ఒకటి). కన్సోలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ శారీ దరరు. 120/- లో సగం దర (రు. 60). మొదటి బహుమతి ఇతర వాటితో పేరుగా వున్న, దానికి, అదే విధంగా వున్న దానికి కన్సోలేషన్ బహుమతి వుండును. ఇది సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు చట్ట బద్ధమైనది.

9	14	7	12
18	3	16	5
11	10	13	8
4	15	6	17

రూల్సు : 1. ఒక అంకెమ ఒకసారి మాత్రమే ఉపయోగించి 4 నుండి 19 వరకుగల అంకెలను వాడి ఎటుకూడినా మొత్తం 48 వచ్చునట్లు చేయవలయును. బహుమతి గెలిచినవారు పోస్టేజి. ప్యాకింగ్ ఖర్చులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీమాత్రమే పంపాలి. మా కార్యాలయము మొట్టమొదటిగా అందిన ఎంట్రీకు రు. 100/- విలువగల స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులోనే వుండవలెను.

ఉదాహరణకు 42

పోస్టింగ్ ఆఖరు తేదీ : 26-10-77.

ATLAS TEXTILES (AJD-46),
P. B. No. 95 ALIGARH-202 001.

తెల్ల వెంట్రుకలు

రంగు వేసుకొనుట ద్వారా కాదు. "మా కేశరంజని" ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను సహజమైన నల్లని జుత్తుగా మార్చును. మెదడు, కళ్ళకు కూడా టానిక్ లాంటిది. ధర రు. 12/- పంత్సప్తి, శాశ్వతమైన పలితానికి ఒకేసారి 3 సీసాలు రు. 27/-

SHYAM AYURVED BHAVAN (S.7)
P.O. KATRI SARAI (GAYA)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెలిఫోను నంబరు :— 1085 నెల్లూరు సర్కిలు :— నెల్లూరు

చిట్ టెండరు నోటీసు నంబరు 15/77-78 తేదీ 24-9-77

పిలువేసిన టెండర్లు లమ్‌పమ్ కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు మూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింది ఉదహరింపబడిన పనులకు ఎదురుగా నూచించిన ప్రకారము రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి తేది 28-10-77 మధ్యాహ్నము 3 గంటల వరకు (ఐ. ఎస్. టి) నెల్లూరు వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు ఆరోజు మధ్యాహ్నము 3-30 గంటలకు మూపరింటెండింగు ఇంజనీరువారిచేగాని వారి ద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరువబడును. ఆలస్యముగా చేరిన టెండర్లు పరిగణింపబడవు

టెండరు షెడ్యూలు కోరువారు తాము ఏవిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో రిజిస్టరైనట్టు దాఖలా చూపవలెను.

క్రమసంఖ్య	పనియొక్క పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము చలానా లేక బ్యాంకు డ్రాఫ్ట్ టెండరుతో	బ్యాంకు గ్యారంటీ వ్రాయు సమయమున	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు అమ్మకపు వస్తువుతో సహా	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కంట్రాక్టర్లు
1.	మద్రాసు-కలకత్తారోడ్డు మైలు 126/5 వద్దనున్న ఓవర్ బ్రిడ్జికి అప్రోచ్‌రోడ్లుపేయుట (మిగిలినపనిపూర్తిచేయుట)	4 500/-	రూ 3,000/-	నేవనల్ హైవేస్ గూడూరు	రూ 103-00	4 నెలలు	I నుండి III
2	దొనకొండ-వెంకటాచలంపల్లి రోడ్డు కి. మీ. 0-00 నుండి 18_00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	5,850/-	3,900/-	ఒంగోలు	103_00	6 నెలలు	I నుండి III
4.	పాతమద్రాసు రోడ్డు కి. మీ. 10.60 నుండి 12_00 వరకు ప్రత్యేక మరామత్తు చేయుట	1,800/-	1,200/-	ఒంగోలు	103_00	4 నెలలు	I నుండి III

టెండరు షెడ్యూలు కోరువారు షెడ్యూలు కొరకు మూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు వారికి 15-10-77 సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో షెడ్యూల ఖరీదు అరవ కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు మరియు భవనముల శాఖ వారి ఖాతాకి "882 పి. డబ్ల్యు అదర్ రెమిటెన్ సెస్ వద్దనుకు ఎ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసి చలానా జతచేసి పంపవ

చిత్తూరు, ప్రొద్దుటూరులలో 3.5 కోట్ల ఖర్చుతో పాడిపరిశ్రమాభివృద్ధి కేంద్రాలు

విశాఖ కోపరేటివ్ డెయిరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

విశాఖపట్టణం, సెప్టెంబర్ 29— గ్రామీణ ఆర్థికవ్యవస్థను మెరుగుపరచేందుకు దేశవ్యాప్తంగా వి చిత్తూరు ప్రొద్దుటూరులలో ఒక్కొక్కటి 3-5 కోట్ల రూపాయల వ్యయంతో రెండు కొత్త పాడిపరిశ్రమ కేంద్రాలను నెలకొల్పనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

138 లక్షల ఖర్చుతో నిర్మించిన విశాఖ సహకార పాడిపరిశ్రమాభివృద్ధి కేంద్రానికి విన్న సాయంత్రం ప్రారంభోత్సవంచేస్తూ, పాడిపరిశ్రమ, కోళ్ళ పెంపకంవంటి వృత్తులను ప్రారంభించవలసిందిగా గ్రామీణ పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన వ్యక్తంచేశారు.

విశాఖలో 1500 కోట్ల రూపాయల ఖర్చుతో నెలకొల్పనున్న ఉక్కు కర్మాగారం పని ప్రారంభించినపుడు దానిలో 10 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని, కాగా పాడిపరిశ్రమ కోళ్ళ పెంపకం వంటి వాటిపై కేవలం 10 కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే దానివల్ల లక్షలాది ప్రజలకు ఉపాధి కల్పించవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు

సమావేశానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలక్రితం పాల ఉత్పత్తిలో దేశంలో 11వ స్థానాన్ని ఆక్రమించిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు మూడవ స్థానానికి చేరుకున్నదని, కోళ్ళ పెంపకం విషయంలో 14వ స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకున్నదని చెప్పారు

తొలుత విశాఖ పాడిపరిశ్రమ కేంద్రం శక్తి రోజుకు 50 వేల లిటర్లు అని, దీని వల్ల విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని అనేకమంది సన్నకారు, చిన్నరైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా నెల్లూరు కల్చరల్ అసోసియేషన్‌వారు ఏకపాత్రాభినయం, సినిమా పాటల పోటీలు నిర్వహించినప్పటి చిత్రం. వందన సమర్పణ చేస్తున్న పి. వీరాస్వామిని వేదికపై వున్న రమాప్రభ, శరత్‌బాబులను ఫొటోలో చూడవచ్చు.

షా కమిషన్ విచారణ

[1వ పేజీ తరువాయి]

ఏకపక్ష నిర్ణయం కాగలదని ఆయన ఆరోపించారు.

ఢిల్లీ హైకోర్టు జస్టిస్ అగర్వాల్ హోదాను తగ్గించి సెషన్స్ కోర్టు జడ్జీగా నియమించడం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఆయన వర్ణించారు.

శ్రీ అగర్వాల్ ఢిల్లీ హైకోర్టులో "మీసా" బెంచిలో వున్నప్పుడు శ్రీ కులదీప్ నయ్యర్ కేసు వచ్చిందని, అప్పుడు ఆయన ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా లేనని ఆఫీసర్ చెప్పారు.

జస్టిస్ అగర్వాల్ కేసు పరిశీలించే టప్పుడు గూఢచారిశాఖకు వివేదికను పంపవలసిందిగా కోరారా? (ఆ వివేదికలో అస్పష్టమైన ఆరోపణలు వున్నాయి) "మీసా" బెంచిలోని మరొక న్యాయమూర్తి శ్రీరంగరాజన్‌ను సుదూర ప్రాంతానికి బదిలీచేయడం యాదృచ్ఛికంగా జరిగిందా? అని శ్రీ షా ప్రశ్నించారు.

శ్రీ మాథుర్ విచారణ రహస్యంగా జరిగిందని, ఆయన కొన్ని రహస్యాలు వెల్లడించారని శ్రీ షా చెప్పారు.

ఆత్యయిక పరిస్థితి ఇంకా కొద్ది నెలలో ఎత్తివెస్తారనగా, ప్రభుత్వంలో లేని కొంతమంది ఏరిపాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకొనడానికి యత్నిస్తున్నట్లు అభిప్రాయపడిన రోజులలోకూడా, తన శాఖలో ఇతరులు జోక్యంచేసుకొనడానికి తాను అనుమతించ లేదని శ్రీ గోఖలే స్పష్టంచేశారు. రాజారామ్ మాట్లాడుతూ, మూడు సంవత్స

పల్లెలు-బస్తీలు

చలనచిత్రంపై గోష్ఠి

మిర్యాలగూడ, సెప్టెంబరు 29—ఇటీవల ఇక్కడ "బైదికాళిదాసు" చిత్రంపై గోష్ఠిని స్థానిక లక్ష్మీథియేటర్‌లో సినీ గోయర్స్ అసోసియేషన్‌వారు ఏర్పాటు చేశారు. ఎగ్జిబిటర్ శ్రీ కర్నాటి రత్నయ్య అధ్యక్షత వహించారు. నల్గొండ జిల్లా మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ మెడిపెట్టి వెంకటేశ్వర్లు, సహకారదర్శకులు శ్రీ ఎ. విశ్వమయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. రామావతారరావు గోష్ఠిని ప్రారంభించారు

అసోసియేషన్

జగిత్యాల, సెప్టెంబరు 29— ఇటీవల కరీంనగర్ జిల్లా నాన్-మెడికల్ అసోసియేషన్ ఎన్నికలను శ్రీ వెంకటస్వామి, శ్రీ యూఖాన్‌అలీ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ కిందివారు ఎన్నికయ్యారు. అధ్యక్షులు: శ్రీ టి. వి. లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ కిష్టయ్య. జనరల్ సెక్రటరీ: శ్రీ ఎన్. సుధాకరరెడ్డి. కోశాధికారి: శ్రీ వి మల్లయ్య.

పూర్వ విద్యార్థుల సంఘం

కొత్తగూడెం, సెప్టెంబరు 29—ఇటీవల గౌతంపూర్ అప్పర్ ప్రయిమరీ స్కూల్, జిల్లా పరిషత్తు సింగరేణి కాలరీస్ జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు శ్రీ ఎన్. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: శ్రీ సిహెచ్. కాయిలు—ప్రెసిడెంట్, శ్రీ టి. నరసయ్య—కార్యదర్శి, టి. రాజయ్య — జాయింట్ సెక్రటరీ. శ్రీ కె వత్యనారాయణ—కోశాధికారి, ఎస్ కె. అజమత్‌పాషా — ఉపాధ్యక్షులు.

1978 జూన్ నాటికి గోదావరి సౌత్ కెనాల్ డీప్‌కట్ పనుల పూర్తి

—రాష్ట్ర గవర్నర్‌కు అధికారుల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, సెప్టెంబరు 29—రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జి విన్న గోదావరిసౌత్ కెనాల్ డీప్‌కట్‌ను సందర్శించారు. ఆమెకు పోచంపాడు చీఫ్‌ఇంజనీరు శ్రీ డి. ఎల్. ఎన్. రాజు స్వాగతం చెప్పారు జిల్లా కలెక్టరు శ్రీ పి.సి. పరేఖ్ అధికారులను పరిచయంచేశారు. గోదావరి సౌత్ కెనాల్ లోతుగా త్రవ్వవలసివచ్చిందని, 51 నుంచి 56వ మైలు మధ్య కాల్వ 79 అడుగుల లోతు వుంటుందని శ్రీ రాజు గవర్నరుకు వివరించారు.

మొత్తం 261.81 లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ కాల్వ వచ్చే సంవత్సరం జూన్ నాటికి పూర్తికాగలదని. తద్వారా 7.40 క్యూసెక్కుల నీరు కాల్వలో ఏడు దల కాగలదని ఆయన గవర్నరుకు తెలియజేశారు కాల్వ పని పురోగతిపట్ల గవర్నరు సంతృప్తి వ్యక్తంచేశారు.

జగిత్యాల తాలూకా చెర్‌గల్ వ్యవసాయ క్షేత్రాన్నికూడా గవర్నరు సందర్శించారు. ఆమెకు ప్రాజక్ట్ అడ్మినిస్ట్రేటర్ తురాబుల్ హస్సన్ స్వాగతం చెప్పారు ఈ క్షేత్రంలో 113 ఎకరాల భూమి వుందని. దానిలో 46 ఎకరాలు మాగాణి వ్యవసాయం కోసం అభివృద్ధిచేసినదని, 27 ఎకరాల మెట్ట పాగుకు సిద్ధంచేశామని ఆయన వివరించారు.

45 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన వ్యవసాయ క్షేత్రం ఆఫీసు భవనాలకు గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

పొదంపాడు పైలెట్ పథకం క్రింద ఆయకట్టును ఏ విధంగా అభివృద్ధి పరచిందీ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సీతాపతిరావు వివరించారు వ్యవసాయ శిక్షణా కేంద్రంలో పరికరాలు కొనుగోలుకు 3.2 లక్షల రూపాయలు ఖర్చుచేసినట్టు ఆయన చెప్పారు. శిక్షణ కేంద్రాన్ని కూడా గవర్నరు సందర్శించారు. షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల రైతులకు ఈ కేంద్రంలో భూమి అభివృద్ధికి సంబంధించిన శిక్షణ ఇస్తున్నారు.

ఈ సందర్భంలో శ్రీమతి శారదాముఖర్జి ప్రసంగిస్తూ, కష్టపడి పనిచేసినపుడే పేద రికం తొలగిపోగల దన్నారు రాష్ట్రం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు అధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని, వారికి కల్పిస్తున్న పరపతి అవకాశాలను కూడా సక్రమంగా వాడుకోవాలని ఆమె ఉద్బోధించారు.

జగిత్యాల వ్యవసాయ అభివృద్ధి బ్యాంకి 11 గ్రామాలకు చెందిన 108మందికి ఇచ్చిన 3.12 లక్షల రూపాయలను గవర్నరు పంచిపెట్టారు.

జిల్లా కలెక్టరు శ్రీ పరేఖ్ అధ్యక్షత వహించారు. శ్రీ తురాబుల్ హస్సన్ స్వాగతం చెప్పారు

తిరుపతి వార్త

వెండి—బంగారం ధరలు

బొంబాయి, సెప్టెంబరు 29—

బంగారం	633-00
వెండి	1243-00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబరు 29—

వేరుపెనగ గింజ	250-00
వేరుపెనగ మూవె	670-00
వేరుపెనగ పిండి	83-00
నువ్వుల మూవె క్వింటాలు	800,00
ఆముదం విడిగా క్వింటాలు	680,00
కొబ్బరినూనె టిన్ను 16.06కిలోలు	218,00

ధాన్యం—బియ్యం

విజయవాడ, సెప్టెంబరు 29—

అక్కుళ్ళు ధాన్యం క్వింటాల్	92-00
మసూరి ,,	112-00
మసూరి బియ్యం	190-00
అక్కుళ్ళు ,,	160-00
తాడేపల్లిగూడెం	
మసూరి (ధాన్యం) క్వింటాలు	118-67
అక్కుళ్లు	105-34
మసూరి (బియ్యం)	19..-00
అక్కుళ్ళు	180-00
కాకినాడ	
మసూరి (ధాన్యం)	124-00
అక్కుళ్ళు	110-66
మసూరి (బియ్యం)	210-00
అక్కుళ్ళు	180-00

అపరాలు

విజయవాడ, సెప్టెంబరు 29—

కందులు క్వింటాల్	280-00
మినుములు	265-00
పెసలు	212-00
పెసగలు	205-00
నంద్యాల	
కందులు	300-00
మినుములు	265-00
పెసలు	215-00
పెసగలు	210-00
వేరుపెనగ	
అముదాలవలస	177-00
కడప	225-00
ఆదోని	220-00
వేరుపెనగనూనె	
విజయవాడ, సెప్టెంబరు 29—	
విజయవాడ	745-00
నంద్యాల	740-00
అనంతపురం	750-00
ధనియాలు	
విజయవాడ	750-00
గుంటూరు	675-00
పొగాకు	
విజయవాడ (ఉత్తరాది)	700-00
మిర్చి	
విజయవాడ ఒకటవ రకం	700-00
రెండవ రకం	650-00
గుంటూరు ఒకటవ రకం	700-00
రెండవ రకం	600-00
పసుపుకొమ్ములు	
దుగ్గిరాల	795-00
కొబ్బరికాయలు	
	కొత్తవి / పాతవి
విజయవాడ	1000-00 / 1050-00
పాలకొల్లు	825-00 / 1000-00
బెల్లం	
తాడేపల్లిగూడెం 1వ రకం	144-00
2వ రకం	125-00
3వ రకం	100-00
అనకాపల్లి మొదటి రకం	151-00
రెండవ రకం	130-00
మూడవ రకం	112-00
చిత్తూరు ఒకటవ రకం	147-00
రెండవ రకం	120-00
మూడవరకం	97-00

అనకాపల్లినుంచి విదేశాలకు బెల్లం ఎగుమతి: కేంద్రం అనుమతికై రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు

అనకాపల్లి, సెప్టెంబరు 29 — రాష్ట్రంలోని బెల్లం మార్కెట్లలో అతి పెద్దదిన అనకాపల్లి నుంచి బెల్లం ఎగుమతి చేయడాన్ని అనుమతించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విన్న ఇక్కడ వెల్లడించారు.

అనకాపల్లి సహకార మార్కెటింగ్ సంఘం స్వర్ణోత్సవ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఇండొనీసియా, ఈజిప్టు, జపాన్ దేశాలు అనకాపల్లి బెల్లాన్ని దిగుమతి చేసుకోవాలని ఆసక్తి కనబరుస్తున్నాయని, కాని పరిమాణం లభించకపోవడం అనకాపల్లి వ్యాపారులు ఎగుమతి వాణిజ్యాన్ని చేపట్టలేకపోతున్నారని అన్నారు దేశంలో అనేక రాష్ట్రాలకు అనకాపల్లి నుంచి ఇంతకుముందే బెల్లం ఎగుమతి చేయడం జరుగుతున్నది.

అయిదారేళ్ళలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

గోదావరి నదీ జలాలను విశాఖపట్నానికి మళ్ళించడానికై నిర్మించాలని సంకల్పించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రెండు వందల కోట్ల రూపాయల ఋణాన్ని రాష్ట్రం ప్రపంచ బ్యాంకివద్ద నుంచి పొందగలిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వచ్చే అయిదారేళ్ళలో పూర్తికాగలదన్న ఆశాభావాన్ని శ్రీ వెంగళరావు వ్యక్తంచేశారు. ఈ ప్రాజెక్టును ఆరవ ప్రణాళికలో చేర్చవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగిందని ఆయన అన్నారు.

బలహీన వర్గాల వారందరికి ఇండ్ల స్థలాలు

రాష్ట్రంలోని హరిజనులు, గిరిజనులు, తదితర ఆర్థికంగా బలహీనవర్గాలకు చెందిన ప్రజలందరికి వచ్చే రెండు మూడేళ్ళలో ఇండ్ల స్థలాలు సమకూర్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయిక, పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదలకు ప్రభుత్వం ఎంతటి ప్రాధ్యాన్యత వహిస్తున్నదో, వెనుకబడిన తరగతుల వారి సముద్ధరణకు కూడా అంతటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

తెలంగాణాలో మాదిరిగా ఆంధ్ర ప్రాంతంలోని అన్ని తాలూకాలలోను మార్కెట్ యార్డులను సక్రమమైన మార్కెట్ వసతి కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని ఆయన అన్నారు. అనకాపల్లికి బైపాస్‌రోడ్డు నిర్మాణం సమస్యను గురించి పరిశీలించగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రమైన అనకాపల్లిలో నలభై ఎకరాల స్థలంలో ఆధునికమైన మార్కెట్ యార్డు నిర్మాణం జరగాలని శ్రీ వెంగళరావు సూచించారు

సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రసంగిస్తూ సహకార సంస్థలు ఏటా కొన్ని వస్తువుల సరఫరాతో సంతృప్తి చెందక తమ కార్యకలాపాలను విస్తృతపరచుకోవాలని ప్రయత్నించాలని కోరారు. జాతీయ సహకార సంస్థల సహాయాన్ని పొందడానికి బదులుగా ఎదకాలను సమర్పించాలని మార్కెటింగ్ సంఘాలను ఆయన కోరారు

డాక్టర్ చెన్నారెడ్డి

హైదరాబాదు, సెప్టెంబరు 29—ఉత్తరప్రదేశ్ గవర్నరుగా డాక్టరు చెన్నారెడ్డి ఎదనీ విరమణ చేసి అర్హులైన మరొక లేదిన దక్షిణ వర్సిటీలో హైదరాబాదును చేరుకుంటారు.

ఏడాదిలోగా విశాఖ జిల్లా కోసం రిజర్వాయర్ నిర్మాణం పూర్తి

—చోడవరంలో ముఖ్యమంత్రి ప్రకటన

చోడవరం, (విశాఖ జిల్లా) సెప్టెంబరు 29— విశాఖపట్నం జిల్లాలోని కోసం రిజర్వాయర్ నిర్మాణం వచ్చే వర్షాకాలం నాటికి పూర్తికాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విన్న ఇక్కడ ప్రకటించారు. జిల్లాలోని మరొక నీటిపారుదల పథకం రాయ్‌వాడ రిజర్వాయర్ నిర్మాణం వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తికాగలదని ఆయన అన్నారు.

శ్రీ వెంగళరావు విన్న ఇక్కడ కొత్త మార్కెట్ యార్డ్ భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, పై ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించి ప్రకటించారు.

వెనుకబడిన తరగతులు తదితర బలహీన వర్గాల ప్రజల సముద్ధరణకు ప్రభుత్వం ఒక బృహత్పథకాన్ని చేపట్టింది, ఈ పథకం క్రింద వారికి ఇండ్లస్థలాలు, వ్యవసాయ భూములు మంజూరుచేయడం, గృహనిర్మాణానికి ఆర్థికసహాయం కల్పించడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

చోడవరంలో ఒక పబ్-కోర్టును ప్రారంభించనున్నట్టు కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. అనంతరం మడుగుల గ్రామం వద్ద ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, వచ్చే నవంబరు మొదటి తేదీనుంచి మడుగుల ముఖ్యపట్టణంగా కొత్తగా మడుగుల తాలూకాను ఏర్పాటుచేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లాలోని కొన్ని ముఖ్యపట్టణాలలో రాను జరిపిన పర్యటనలో నర్సీపట్నం వద్ద 12.5 లక్షల ఖర్చుతో నెలకొల్పనున్న పాల శీతలీకరణ కేంద్రానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన కావించారు. నర్సీపట్నం, చోడవరంలలో రెండు పారిశ్రామిక వాణిజ్య హోటళ్ళను నిర్మాణానికి అక్కడ శంకుస్థాపన చేశారు. నర్సీపట్నంవద్ద బస్ కాంపెక్సు నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన కావించారు.

రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ నూతన కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 29— ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడుగా శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎన్ ఆర్. గుప్తా కార్యదర్శిగా శ్రీయం. ఏ. శేషయ్య ఎన్నికయ్యారు.

కోళ్ళ పరిశ్రమకు విద్యుత్ టారిఫ్‌ను 75 పైసల నుంచి 35 పైసలకు తగ్గించినందుకు ప్రభుత్వాన్ని వారు అభినందించారు కోళ్ళ ఆహారంపు రేట్లను తగ్గించాలని. కోళ్ళకు ఉచితంగా టీకాలు వేయాలని సమావేశంలో తీర్మానించారు.

లక్నో అల్లర్లకు నిరసనగా డిప్యూటీమంత్రి రాజీనామా

లక్నో, సెప్టెంబర్ 29 లక్నోనగరంలో ఈమధ్య కాలంలో ఎన్నడూ జరిగనిరీతిలో విన్న నగరంలోని పాతబస్తీలో పియా, నుస్సా తెగల మధ్య జరిగిన కొట్లాటలలో పోలీసులు జోక్యంచేసుకొని కాల్పులు జరపగా అయిదుగురు మరణించగా, దాదాపు 24 మందికి గాయాలు తగిలాయి.

ఈ తీవ్ర పరిణామాలు జనతా పార్టీలో చీలికలు తెచ్చేవిగామారి, డిప్యూటీ మంత్రి శ్రీ ఆరిఫ్‌ఖాన్ రాజీనామా కూడా చేశారు.

ఈ సంఘటనలపై ముఖ్యమంత్రి శ్రీ యాదవ్ విన్న ఒక ప్రకటన చేస్తూ, ఈ కొట్లాటలలో అయిదుగురు వ్యక్తులు మరణించగా, 11మంది గాయపడారని, నగరంలో అనేక ప్రాంతాలలో కర్ఫ్యూ విధించడం జరిగిందని అన్నారు.

పరిస్థితులు అదుపులోకి వచ్చినట్టు ముఖ్యమంత్రి తెలియజేస్తూ, ఈ సంఘటనలపై న్యాయవిచారణకు ప్రభుత్వం ఒక హైకోర్టు జడ్జీని నియమించిందని ఆయన తెలిపారు.

ఈ సంఘటనలో దాదాపు 40 మంది వరకు మరణించి వుండవచ్చునని కొందరు జనతా శాసనసభ్యులు ఒక ప్రకటనలో ఆరోపించారు ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి రాజీనామా ఇవ్వాలని కూడా వారు ఆ ప్రకటనలో కోరారు.

ఈ సంఘటనల కారణంగా విన్న అసెంబ్లీ సమావేశం రెండుసార్లు వాయిదా పడింది

ఒక సభలో జనతా పార్టీలోని ముస్లిం సభ్యులు స్పీకర్ ముందు పైకాయింపు జరిపి పలు కార్యక్రమాలకు అంతరాయం కల్పిస్తామని కూడా బెదిరించారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి జవాబిచ్చిన తర్వాత పరిస్థితులను అదుపుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించి, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు వాకౌట్ జరిపారు

నున్నీ తెగవారు మొన్న అర్థంతరంగా తెలిపినా లెక్కచేయకుండా షియా తెగవారు విన్న ఊరేగింపు జరపడానికి ప్రభుత్వం అనుమతి నివ్వడమే ఈ అల్లర్లకు కారణమని పలువురు జనతా సభ్యులు విమర్శించారు.

లక్నోనుంచి అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ డి. పి. బోరా తన ప్రసంగంలో విన్న తెల్లవారుఝామున షియాల ఊరేగింపుపై దాడులు జరపడంతో అల్లర్లు ప్రారంభమయ్యాయని అన్నారు అనేక ఇళ్ళకు దుకాణాలకు నిప్పు పెట్టారని వీధులలో శవాలు పడివున్నాయని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి వైఖరికి విరసనగా రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఆరిఫ్ ఖాన్ తన పదవికి రాజీనామాచేసి, మంత్రిగా వుండడంకంటే సాధారణ సభ్యునిగా వుండి తన కార్యకలాపాలను మరింతగా నిర్వర్తించగలనన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

విన్న సంఘటనలలో మరణించినవారి కుటుంబాలకు అయిదేసి వేలు. గాయపడిన వారికి 250 రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాడు.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సిబ్బంది సంఘం

బందరు, సెప్టెంబర్ 28 — ఆంధ్రప్రదేశ్ జిల్లాగ్రంథాలయ సంస్థఎంప్లాయీస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇటీవల విజయవాడ రాజగోపాల్ స్మారక గ్రంథాలయంలో శ్రీ వేములపల్లి చంద్రశేఖరరావు అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ వి రామిరెడ్డి (కార్యదర్శి జిల్లాగ్రంథాలయ సంస్థ నెల్లూరు). ఉపాధ్యక్షులు శ్రీ వై. నరసింహారావు (విజయవాడ) శ్రీ ఎ. గోపాలన్ (అనంతపురం) శ్రీ వి రంగారావు (నిజామాబాద్)

ప్రధానకార్యదర్శి శ్రీ చెట్టి రాధాకృష్ణమూర్తి (మచిలీపట్నం). కార్యదర్శులు శ్రీ జ రాజగోపాల్ (విజయ). శ్రీ పి. విశ్వనాథ్ (హైదరాబాద్)

రు. 10,000 విలువగల బహుమతులు గెలవండి-ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు 46 మొత్తముగలనమూనా.

4	19	16	7
14	9	10	13
11	12	15	8
17	6	5	18

మొదటి బహుమతి : టెలివిజన్ సెట్ రెండవ బహుమతి : టేప్‌రికార్డర్ లేక రేడియోగ్రాం. మూడవ కన్సోలేషన్ బహుమతి: 200 లేక ఎక్కువ 4 బాండ్ సూపర్ మోడల్ ట్రాన్సిస్టర్లు సెట్ ధర రు. 270/- లో సగందర. ఇతర వాటితో వేరుగా వున్న సొల్యూషనుకు మొదటి బహుమతి. అదే విధంగా వున్నదానికి కన్సోలేషను బహుమతివుండును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం ప్రమోటర్ల తీర్మానం కాయ మైనది. మరియు చట్టబద్ధమైనది.

తెల్లకాగితంపై బాణ గడులను నమూనాలో వున్న విధంగా 16 గడులుతయారు చేసి 5 (ఐదు) నుండి 10 (ఇరవై) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 50 (ఏబది) వచ్చునట్లు అమర్చాలి. పలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచిన వారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఏజంటు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో నీయబడిన విధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. జ్యూరిస్‌డిక్షన్ ఢిల్లీలోనే. మొదటగా అందిన ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు. 101/- వగదు ఇవ్వబడును. క్లోజింగ్ తేదీ 11-10-77

ROXY AGENCIES (AJ-11)
Geeta Colony, Delhi—110 031

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ

ఇరిగేషన్ సర్కిల్, శ్రీకాకుళము

టెండరు నోటీసు నెం. 39/1977-78 తేది: 23-9-1977

ఈ క్రింద సుదహరించిన పనులు చేయుటకు 11వ కాలములో తెలుపబడిన రిజిస్టరుడు కంట్రాక్టరుల నుండి నిర్ణీత పారములలో సూపరింటెండింగు ఇంజనీరు, ఇరిగేషను వర్కిలు, శ్రీకాకుళము వారి కార్యాలయములో క్రింద సుదహరించిన దినమున సాయంకాలం గం. 4-00 వరకు కాలము 12 నిలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అదే రోజున సాయంత్రం గం 4-30 లకు టెండరు దాఖలు లేక వారి ఏజెంట్ల సమక్షములో టెండర్లు తెరవబడును.

క్రమ సంఖ్య	పని వివరము	కాంట్రాక్టు విలువ	ఇ.ఎం.డి.	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ	టెండరు ఫారము అమ్మే చివరి తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	
1.	వంశధార ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ మైలు 14/5+33 నుండి మైలు 15/0.000 వరకు త్రవ్వుట	రూ. 1,12,000	రూ. 5,600/-	రూ. 3,870/-	అసిస్టెంటు పే మరియు అక్కౌంట్సు ఆఫీసరు. వంశధారా ప్రాజెక్టు శ్రీకాకుళం	(సూపరింటెండింగ్ ఇంజనీరు) రూ. 50.00	25-10-77 నుండి 29-10-77 వరకు	రూ. 2-10-77	మూడవ తరగతి అప్రెంటిస్ గడులు	3-11-77		

1. పంపకదార ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ మైలు 14/5+33 నుండి మైలు 15/0.000 వరకు త్రవ్వుట పనికి సంబంధించిన టెండరు ఫారములు సూపరింటెండింగు ఇంజనీరు, శ్రీకాకుళంవారి కార్యాలయములో నిర్ణయించబడిన రుసుమును డిమాండు డ్రాఫ్టు ద్వారా లేక చలానా రూపములో చెల్లించి పొందవలయును. టెండరు షెడ్యూలు ఫారములు పోస్టుద్వారా పంపబడవు టెండరు ఫారములు టెండరు దారు స్వయముగా ఈ కార్యాలయమునందు నిర్ణయించబడిన తేదీలలో పనిచేయు వేళలయందు పొందవలయును.
2. గడువు తేదీ దాటి చేరిన దరఖాస్తులు అంగీకరించబడవు
3. టెండరుదార్లు వారి దరఖాస్తులతోబాటు వారు కాంట్రాక్టుగా నమోదు చేయబడిన ధృవీకరణ పత్రమును కూడా జతపరచవలయును టెండరుదార్లు వారి దరఖాస్తులతోబాటు గాని లేక టెండరు షెడ్యూల్సును పొందు సమయమునగాని కంట్రాక్టుగా నమోదు చేయబడిన ధృవీకరణ పత్రమును జతపరచి టెండరు షెడ్యూల్సును పొందవచ్చును అట్లు చేయబడని దరఖాస్తు దారులకు టెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు. టెండరు షెడ్యూల్సు పైన తెలుపబడిన గడువు తేదీ దాట ఇవ్వబడవు.
4. టెండరు షెడ్యూలు కొరకు చెల్లింపవలసిన రుసుమును డిమాండు డ్రాఫ్టుద్వారా లేక చలానా రూపములో 6వ కాలములో సుదహరింపబడిన వారికి "సెక్రటరి ఇరిగేషన్ పి. డబ్లు. ఎకౌంటు" చెల్లింపవలయును. టెండరు షెడ్యూల్సు గురించి చెల్లించు రుసుము మనీఆర్డరు ద్వారా అంగీకరించబడదు. టెండరు షెడ్యూల్సు గురించి చెల్లించు మొత్తము ఎట్టి పరిస్థితులలోనూ వ

రు 1,000/– నుండి రు 2,000/– వరకు

మీ పూర్తి – పాక్షిక సమయాలలో సంపాయించండి.
చిరసాహిత్యంకొరకు దిగువవారికి వ్రాయండి/సంప్రతించండి

గుజరాత్ సేవింగ్స్

* బీసెంటురోడ్డు, గాంధీనగర్, విజయవాడ, ఫోను: 72152
* డి. నెం. 29–11–40, నేరాల బిల్డింగ్, గుంటూరు
* వి.వి.యస్. మెన్షన్, శేషపిరాన్ స్ట్రీట్, చిత్తూరు
* గంజ్‌రోడ్డు, కామారెడ్డి
* ట్రంకురోడ్డు, ఒంగోలు
* ట్రంకురోడ్డు, నెల్లూరు
* నెహ్రూరోడ్డు, కర్నూల్
* పట్టాభి మార్కెట్, మచిలీపట్నం
* మెయిన్ బజార్, కాకినాడ
* రింగురోడ్డు, శ్రీకాకుళం
* షావుకార్ పేటర్ సాహెబ్ స్ట్రీట్, కడప
* బస్సుస్టాండు దగ్గర, విర్మల్
* సుందర్‌భవన్, బస్మాం
* బోస్ రోడ్డు, తెనాలి
* గాయత్రి బిల్డింగ్, నల్గొండ
* గణేష్ భవన్, హన్మకొండ
* మెయిన్ రోడ్డు, రాజమండ్రి
* మార్కెట్ రోడ్డు, జగిత్యాల
* శాస్త్రి రోడ్డు, కరీంనగర్
* స్టేషన్ రోడ్డు, విశాఖపట్నం
* షా బజార్, మెహబూబ్‌నగర్
* గాంధీ చౌక్, నిజామాబాద్
* అన్నపూర్ణ మార్కెట్, బెల్లంపూర్
* ప్రకాష్ రోడ్డు, అనంతపూర్
* సరోజినిదేవి రోడ్డు, సికింద్రాబాద్
* 5-1-751 బ్యాంక్ స్ట్రీట్, కోఠి, తాజ్ హోటల్ ఎదుట, హైదరాబాద్-1, ఫోను: 53706

హెచ్. ఓ. 518, కల్బాదేవి రోడ్డు
బొంబాయి– 400 002
ఫోను: 310605–310533
భారతదేశమంతటా బ్రాంచీలు కలవు.

ఆకాశవాణి

శనివారం, అక్టోబరు 1

విజయవాడ

ఉ॥ 7-15 సాహితీ స్రవంతి: వై. సుబ్రహ్మణ్యశర్మ కవిత, ధారా రామనాథశాస్త్రి ప్రసంగం, 7-45 రంగస్థలి, 8-30 మహేంద్రవాడ బావనశాస్త్రి: గానం, జి. రామమోహనరావు వయొలిన్, కె. సీతారామ్: మృదంగం మ॥ 1-10 చిత్రతరంగిణి, 1-30 పాలవెల్లి, సా॥ 6-25 జాతీయ "బాపూజీ" నుంచి చింతా యామలయ్య వద్యపఠనం, 7-15 స్త్రీ పైరుపై రైతు సందేహాలను గురించి ఆర్. కృష్ణారావుతో సంభాషణ, నూతితెగులు నివారణ–చర్చ.

హైదరాబాద్–ఎ

ఉ॥ 7-15 శేతు రామన్, పొన్నుస్వామి: వాద్యస్వరం, 7-30 తాళవాద్య కచేరి, 7-40 చిత్రసీమ, 8-30 శాంతా సుబ్రహ్మణ్యం: గానం, మ॥ 2–10 లలిత సంగీతం: నరసింహమూర్తి, వెంకట గోపాలం, మోహన్‌రాజు, చిత్తరంజన్, సరళ, 2–30 బాలానందం, సా॥ 8-15 అన్నమాచార్య పదాలు: ఎస్. కె. వెంకటాచారి, కె. మురళీధర్, 8–45 నవనవంతో దయం–సంగీత రూపకం నుంచి పాటలు 9-30 జాతీయ సంగీత కార్యక్రమం: షమీమ్ అహమద్: సితార్.

హైదరాబాద్–బి

ఉ॥ 9-05 దీపాలీ నాగ్: గానం, సా॥ 8-25 సుగమ్ సంగీత్: మహమ్మద్‌రఫీ, ఆశాభోంస్లే.

యువవాణి: ఉ॥ 7-10 లలిత సంగీతం: డి. జయలక్ష్మి, సా॥ 6-15 పి. సుజాత: గానం.

కడప

ఉ॥ 8-30 డి. పాండురంగరాజు గానం, సా॥ 8-00 శిశుపోషణ–కె. భారతి.

మద్రాసు–ఎ

ఉ॥ 7-00 జి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం, సా॥ 9-15 ముత్తుస్వామి దీక్షితర్ కృతులపై పాశ్చాత్య సంగీత ప్రభావం – సోదాహరణ ప్రసంగం.

విజయవంతమైన 3 వ వారం
విజయవాడ — రాజకుమారిలో
నేటి నుండి విశాఖపట్నం—దసపల్ల చిత్రాలయ

మహామంత్రి తిమ్మరుసు

ఎన్. టి. రామారావు, గుమ్మడి, శోభన్‌బాబు, రేలంగి, దేవిక, ఎల్. విజయలక్ష్మి, ఎస్. వరలక్ష్మి నటించిన–
అశోక్ కుమార్ రిలీజ్.

అందరిని అలరించే వీ వార పత్రిక జ్యోతిచిత్ర వారంవారం చదవండి



ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగుతో పోరు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P.o. Katrisarai (GAYA)







Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520 010.
Editor: Nanduri Ramamohana Rao.